సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

SK1 one NEWS HD

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 171 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | బుధవారం 09-09-2026

## కిలో ఉల్లిపాయలు రూ.32కే..
## వచ్చే వారం నుంచే



❖నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.

❖ఏపీలో కిలో ఉల్లిపాయలు రూ.32కే సర్కార్ అందించనున్నట్లు తెలిపారు.

నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఏపీలో కిలో ఉల్లిపాయలు రూ.32కే సర్కార్ అందించనున్నట్లు తెలిపారు. మిగతా 2లో

## ఫేక్ ప్రచారాన్ని వాస్తవాలతో
# సమర్థంగా తిప్పికొట్టాలి

**గొడ్డలి పార్టీ దుష్ప్రచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించొద్దు**

➢వాట్సప్ గవర్నెన్స్, డిజిటల్ సేవలు.. పాలనలో బెస్ట్ ప్రాక్టీసెస్ పాటించాలి: ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

➢ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేయాలని సీఎం ఆదేశం

➢ఎమ్మార్పీ కంటే ఎక్కువకు మద్యం అమ్మితే కఠిన చర్యలని హెచ్చరిక

➢175 నియోజకవర్గాల్లో రూ.20,400 కోట్ల విలువైన పనులకు ఆమోదం

➢టెక్నాలజీ సాయంతో ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



ప్రభుత్వ, పరిపాలన సేవలను ప్రజలకు మరింత సమర్థంగా అందించడంపై దృష్టి సారించాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ఎమ్మెల్యేలు, నేతలకు పిలుప నిచ్చారు. రెండోరోజు లీడర్‌షిప్ కాన్‌క్లేవ్‌లో ప్రసంగి ంచిన ఆయన, కొన్ని నియోజక వర్గాలు పౌర సేవల్లో మంచి ఫలితాలు సాధిస్తున్నాయని, అన్ని నియోజకవర్గాలు ఆ ఉత్తమ పద్ధతులను (బెస్ట్ ప్రాక్టీసెస్) అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేస్తున్నామని, దీనివల్ల ఏటా రూ.1000 కోట్ల ఆదాయం వదులుకుంటున్నామని మిగతా 2లో

## 'డీఎస్సీ అక్రమాల వెనుక నారా లోకేష్ హస్తం'



⏩డీఎస్సీ అక్రమాలు జరిగినట్టు అధికారులు అంగీకరించారు

⏩విజిలెన్స్ విచారణ జరుగుతోందని చెప్పారు.. అంటే అక్రమాలు జరిగినట్టు తేలిపోయింది. నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలి" అని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేశారు.

డీఎస్సీ అక్రమాలు జరిగినట్టు అధికారులు అంగీకరించారు.. విజిలెన్స్ విచారణ జరుగుతోందని చెప్పారు.. మిగతా 2లో

## నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం

●వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు

●స్వచ్ఛతను పండగల స్ఫూర్తితో కొనసాగించాలని ప్రజలకు పిలుపు

●వడోదరాను మళ్లీ అపరిశుభ్రం కానివ్వబోమని సంకల్పం తీసుకోవాలన్న మోదీ



గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ మిగతా 2లో

## ప్రజస్వామ్యానికి మాయాని మచ్చ... డిప్యూటీ సీఎం

●స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

●ఈ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ భావజాలం, ఆలోచన స్పష్టంగా అర్థమవుతోందని తెలిపారు.



స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ భావజాలం, ఆలోచన స్పష్టంగా అర్థమవుతోందని తెలిపారు. ఈ రోజు మంగళవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. మిగతా 2లో

## మెగా డీఎస్సీపై వైఎస్ జగన్, వైసీపీది దిగజారుడు రాజకీయం



❄ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై వైసీపీ, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు.

❄మెగా డీఎస్సీ ద్వారా సీఎం చంద్రబాబు ప్రభుత్వానికి వచ్చిన పేరు, ప్రతిష్ఠలను తట్టుకోలేక వైసీపీ స్వార్థ రాజకీయాలకు తెరతీసిందని ధ్వజమెత్తారు.

❄డీఎస్సీ అంశాన్ని వైసీపీ నేతలు రాజకీయాలకు వాడుకుంటున్నారని విమర్శించారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై వైసీపీ, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా సీఎం చంద్రబాబు ప్రభుత్వానికి వచ్చిన పేరు, ప్రతిష్ఠలను తట్టుకోలేక వైసీపీ మిగతా 2లో

## తల్లిని దూషిస్తే ఏ కొడుక్కయినా
# రక్తం మరుగుతుంది

**'ఎవరినీ వదలిపెట్టం..' స్పీకర్‌ను ఓదార్చిన సీఎం రేవంత్**

★తెలంగాణకు ఇది చీకటి రోజు

★ఫాంహౌస్ నుంచి సభ్యులను పురిగొల్పారు..

★బీఆర్ఎస్‌ను కాపాడుతున్నారనే అనుమానం కలిగించొద్దు

★స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు 4 కోట్ల రాష్ట్ర ప్రజలకు అవమానం

★ప్రతిపక్ష నేత కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

★అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యుడిని శాశ్వతంగా బర్తరఫ్ చేయాలి: శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి

★22ఏపై చర్చకు పట్టుబట్టిన బీజేపీ.. స్పీకర్‌కు జరిగిన అవమానంపై చర్చ ముఖ్యమన్న అధికార పక్షం

★తెలంగాణ శాసన సభాపతిపై అనుచిత వ్యాఖ్యల వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి తీవ్రంగా స్పందించారు. బాధ్యులెవరైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.



హైదరాబాద్: తెలంగాణ శాసన సభాపతిపై అనుచిత వ్యాఖ్యల వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి తీవ్రంగా స్పందించారు. బాధ్యులెవరైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీల సభ్యత్వం రద్దు చేయించే దిశగానూ ఆయన ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. మంగళవారం మిగతా 2లో

## ప్రజాపాలన కాదు.. ఇది ఎమర్జెన్సీ రాజ్యం



⌘శాసన సభ్యులను, మండలి సభ్యులను సభలోకి రానివ్వకుండా రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు క్రూరంగా దాడి చేసి, సభా హక్కులను కబళించారని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు ఓ ప్రకటనలో మండిపడ్డారు.

⌘ఉల్టా చోర్ కొత్వాల్ కో దాంటే అన్నట్లు మండలి సభ్యులు తాతా మధు, నవీన్ రెడ్డిలను అరెస్టు చేయడం తీవ్ర దురదృష్టకరమని అన్నారు.

శాసన సభ్యులను, మండలి సభ్యులను సభలోకి రానివ్వకుండా రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు క్రూరంగా దాడి చేసి, సభా హక్కులను కబళించారని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు ఓ ప్రకటనలో మండిపడ్డారు.ఉల్టా చోర్ కొత్వాల్ కో దాంటే అన్నట్లు మండలి సభ్యులు తాతా మధు, నవీన్ రెడ్డిలను అరెస్టు చేయడం తీవ్ర దురదృష్టకరమని అన్నారు. హైకోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయకుండా అక్రమ కేసులు బనాయించి మిగతా 2లో


## 'కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అంతా లోకేశే.. రాజీనామా చేయాల్సిందే"

**డీఎస్సీ అక్రమాలపై ప్రతి ఇంట్లోనూ చర్చ జరుగుతోంది.**

●కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్‌ను అమ్మకానికి పెట్టారని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు గుప్పించారు.

●డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్‌సీపీ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు.

●అడ్డ దారిలో ఉద్యోగాలు పొందినవారి వివరాలు ప్రతిరోజూ బయటకు వస్తున్నాయి.



కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్‌ను అమ్మకానికి పెట్టారని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు గుప్పించారు. డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్‌సీపీ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. డీఎస్సీ స్కామ్ బాధితులకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మిగతా 2లో

## సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి



'కేసీఆర్‌ను చంపే కుట్ర జరుగుతోంది'..
కేటీఆర్ సంచలన ఆరోపణలు

కాంగ్రెస్ చేపట్టిన ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి కార్యక్రమంపై కేటీఆర్ ధ్వజం

కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని విమర్శ

శాసనసభలో తమ పార్టీ మహిళా ప్రజాప్రతినిధికి జరిగిన అవమానానికి మిగతా 2లో

## సోషల్ మీడియాను ఎంతమంది
# యాక్టివ్ గా వాడుతున్నారు?

**నేతలు సోషల్ మీడియాను సమర్థంగా వినియోగించాలి: మంత్రి లోకేశ్**

●ప్రభుత్వ అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన

●ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని సోషల్ మీడియాలో తిప్పికొట్టాలని పిలుపు

●ప్రధాని మోదీని, తనను ఉదాహరణగా చూపుతూ నేతలకు దిశానిర్దేశం

●అమరావతి అభివృద్ధిని విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశం



తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో రెండో రోజు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. మిగతా 2లో

సీమకిరణం నంద్యాల కర్నూలు
తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



## నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం

ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. నేడు మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో జరిగిన 'నమో 4 వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "నిన్న నేను ఒక వీడియో చూశాను. నా వడోదరాను చూసి నా ఛాతీ గర్వంతో ఉప్పొంగిపోయింది. అద్భుతం!" అంటూ నగర ప్రజల భాగస్వామ్యాన్ని కొనియాడారు. తన పర్యటనకు ముందు నగరం మొత్తం ఒక ప్రజా ఉద్యమంలా మారి శుభ్రత కార్యక్రమాలు చేపట్టడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వడోదరాలోని ప్రతి కుటుంబంలో స్వచ్ఛతపై సరికొత్త వాతావరణాన్ని సృష్టించిందని పేర్కొన్నారు.ఈ స్వచ్ఛతా స్ఫూర్తిని రాబోయే పండుగలైన గణేశ్ చతుర్థి, నవరాత్రి, దీపావళి వరకు కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "ఈసారి గణపతి వచ్చినప్పుడు, ఆయన ఆశీస్సులన్నీ వడోదరాపైనే కురుస్తాయని నేను భావిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని కేవలం తాత్కాలికంగా కాకుండా, శాశ్వత పౌర నిబద్ధతగా మార్చుకోవాలని సూచించారు. "ఇప్పుడు మనం ఒక సంకల్పం తీసుకుందాం. వడోదరాను మళ్లీ అపరిశుభ్రంగా మారకుండా చూసుకుందాం" అని గుజరాతీలో ప్రజలను కోరారు.ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో వెస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ (డబ్ల్యూడీఎఫ్‌సీ), కొత్త రైల్వే సేవలు, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, గృహ నిర్మాణం, నీటి సరఫరా వంటివి ఉన్నాయి.వడోదరా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, పౌరులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, ఎన్జీవోలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా 20 లక్షల మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా, మోదీ కార్యక్రమానికి 'బుక్‌మైషో' ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్లు నిర్వహించగా, గంటలోనే అందుబాటులో ఉన్న సీట్లన్నీ నిండిపోవడం, మరో 42,000 మందికి పైగా వెయిటింగ్ లిస్ట్‌లో ఉండటం విశేషం.

## ప్రజస్వామ్యానికి మాయాని మచ్చ... డిప్యూటీ సీఎం

ఇది స్పీకర్‌కు కాదు సభకు జరిగిన అవమానం అని తెలిపారు. తాతా మధు, నవీన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సభ తీర్మానించిందన్నారు.యావత్ చట్టసభనే బీఆర్ఎస్ సభ్యులు అవమానించారు. సభాపతిని అంటే సభ మట్నత్తాన్ని అన్నట్లే దళిత వర్గాల్లో పుట్టి ఎదిగి వచ్చిన వ్యక్తి స్పీకర్ గడ్డం ప్రసాద్ అని తెలిపారు. ఫ్యూడల్ విధానం మీద పోరాడిన చరిత్ర ఈ సభకు ఉందన్నారు. ఫ్యూడల్ భావజాలం నుంచి పుట్టిందే బీఆర్ఎస్ అని ప్రస్తుతం ఫాంహౌజ్ కుట్ర నడుస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తాతా మధు, నవీన్ రెడ్డిలపై చర్యలకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని భట్టివిక్రమార్క బలపరిచారు. తీర్మానాన్ని మండలి ఛైర్మన్‌కు పంపాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మంత్రి దామోదర ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పూర్తిగా బలపరుస్తూ సభలో మాట్లాడారు.. రాజ్యాంగ వ్యవస్థల పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం తరపున కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. అనంతరం సభ తీర్మానానికి ఏకగ్రీవంగా ఆమోదం తెలపింది. దీంతో ఎమ్మెల్సీలపై చర్యలకు సంబంధించిన అధికారిక తీర్మానం కాపీని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి పంపనున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన ఎమ్మెల్సీలపై మండలి వేదికగా కఠిన చర్యలు ఉండే అవకాశం ఉంది.

## మెగా డీఎస్సీపై వైఎస్ జగన్, వైసీపీది దిగజారుడు రాజకీయం

స్వార్థ రాజకీయాలకు తెరతీసిందని ధ్వజమెత్తారు. డీఎస్సీ అంశాన్ని వైసీపీ నేతలు రాజకీయాలకు వాడుకుంటున్నారని విమర్శించారు. 16,400 మంది డీఎస్సీ యువత భవిష్యత్తుతో వైసీపీ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని బొండా ఉమా ఆరోపించారు.పచ్చ కామెర్లు ఉన్న వారికి ఊరంతా పచ్చగా కనిపించినట్లు జగన్ వైఖరి ఉందంటూ ఎమ్మెల్యే బొండా ఉమా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీలో అవకతవకలు జరిగాయని ఏపీ హైకోర్టు సైతం వ్యాఖ్యానించిందని చెప్పుకొచ్చారు. నిరుద్యోగులకు దక్కాల్సిన ఉద్యోగాలను అవినీతికి తెరలేపుతూ ఇష్టారీతిన అమ్ముకున్నారని గత ప్రభుత్వంపై ఆయన ఆరోపణలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని గతంలో హామీ ఇచ్చిన జగన్.. ఐదేళ్ల పాలనలో కనీసం ఒక్కసారైనా జాబ్ క్యాలెండర్ విడుదల చేశారా? అని సూటిగా ప్రశ్నించారు. అలాగే, గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ అయినా నిర్వహించారా? అని నిలదీశారు.చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులను మద్యం దుకాణాల ముందు కాపలాగా పెట్టిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనని బొండా ఉమా విమర్శించారు. ఇప్పుడు నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ముందుకెళ్తుంటే.. వైసీపీ మాత్రం రాజకీయ లబ్ధి కోసం మెగా డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేస్తోందని నిప్పులు చెరిగారు. ఏపీ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి వారు తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే ఉమా హెచ్చరించారు.


## ప్రజాపాలన కాదు.. ఇది ఎమర్జెన్సీ రాజ్యం

అరెస్టులు చేయడం అంటే చట్టాన్ని, న్యాయస్థానాలను ధిక్కరించడమేనని హరీశ్ రావు ఆరోపించారు. ప్రతిపక్షం అంటే ఎందుకింత కక్ష రేవంత్ రెడ్డి గారూ.. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అసెంబ్లీకి రాకుండా చేసి ప్రజా సమస్యలు సభలో చర్చకు రాకుండా చేయడమే మీ కుట్రా నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలు, 22-ఎ భూముల వ్యవహారం, భూ కుంభకోణాలు, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలు, రైతుల సమస్యలు అసెంబ్లీలో చర్చకు వస్తాయనే భయంతోనే ఈ అరెస్టులకు పాల్పడుతున్నారని విమర్శించారు.మహిళా శాసనసభ్యుల చీరలు లాగి, గొంతు పట్టుకున్న వారిపై చర్యలు తీసుకోకుండా రివర్స్‌లో బీఆర్ఎస్ నేతలపైనే కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజాపాలన కాదు.. ప్రతిపక్ష గొంతు నొక్కే ఎమర్జెన్సీ రాజ్యం అని విమర్శించారు. బీఆర్ఎస్ శాసనసభ్యుల ఇళ్లను పోలీసులు చుట్టుముట్టడాన్ని తప్పుబడుతూ ఖాకీలను ప్రైవేట్ సైన్యంగా వాడుకుంటూ రేవంత్ రెడ్డి రజాకార్ పాలనను, హిట్లర్ పాలనను తలపిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు చేస్తూ ప్రతిపక్ష గొంతు నొక్కాలని చూస్తున్నారని, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా బీఆర్ఎస్ పోరాటం ఆగదని, ప్రజాక్షేత్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడతామని హరీష్ రావు హెచ్చరించారు.

## కిలో ఉల్లిపాయలు రూ.32కే.. వచ్చే వారం నుంచే

వచ్చే వారం నుంచి 115 రైతు బజార్లలో ఉల్లిపాయలను విక్రయించనున్నట్లు చెప్పారు. మొబైల్ కౌంటర్ల ద్వారా కూడా ఉల్లిపాయలు సరఫరా చేస్తామన్నారు. రేషన్‌తో కిలో కందిపప్పును సబ్సిడీపై ప్రభుత్వం అందించనుందని తెలిపారు. మార్కెట్ ధర కంటే 25-30శాతం తక్కువకు కందిపప్పు విక్రయిస్తామన్నారు. 1.20 లక్షల మెట్రిక్ టన్నుల కంది సేకరణకు కేంద్రం సహకారం అందించనున్నట్లు వెల్లడించారు.నాలుగు నుంచి ఐదు నెలల పాటు కందిపప్పును పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. పామాయిల్ ధరల నియంత్రణకూ కేంద్రంతో చర్చలు జరుపుతామని చెప్పారు. పీడీఎస్ బియ్యంలో 25శాతం నూకల స్థానంలో 10శాతం నూకలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఏపీ పైలట్‌ను కేంద్రం దేశవ్యాప్తంగా అమలు చేయనుందన్నారు. అక్టోబర్ 1 నాటికి వెయ్యి 'మీ మార్ట్' దుకాణాలు ప్రారంభిస్తామని.. ఇప్పటికే 870 'మీ మార్ట్' దుకాణాలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. 64 రకాల నిత్యావసర వస్తువులు తక్కువ ధరలకు మీ మార్ట్ దుకాణాల ద్వారా అమ్మకాలు చేయనున్నట్లు తెలిపారు. 100, 250, 500 గ్రాముల చిన్న ప్యాకెట్లలో సరుకులు అందుబాటులో ఉంటాయన్నారు.రైతులకు 24 గంటల్లోనే ధాన్యం చెల్లింపులు కొనసాగుతాయని నాదెండ్ల వెల్లడించారు. 37-38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉందన్నారు. పీడీఎస్‌లో పంచదార, పచ్చిశనగల పంపిణీ యథావిధి కొనసాగుతుందన్నారు. త్వరలో రేషన్‌తో పామాయిల్ సరఫరా చేయడమే లక్ష్యమని తెలిపారు. ఎల్‌పీజీ రీబుకింగ్‌కు 25 రోజుల గ్యాప్ అమల్లోకి రానుందన్నారు. విజయసాయి రాజకీయ పార్టీని మంత్రి స్వాగతించారు. ఎవరైనా పార్టీ పెట్టొచ్చన్నారు. విజయసాయిరెడ్డి రాజకీయ ప్రవేశానికి స్వాగతం పలికారు. కాగా.. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా నేషనల్ కోపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి ఖరేని మంత్రి నాదెండ్ల మనోహర్ కలిశారు.

## 'డీఎస్సీ అక్రమాల వెనుక నారా లోకేష్ హస్తం'



అంటే అక్రమాలు జరిగినట్టు తెలిపోయింది. నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలి" అని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. విజిలెన్స్‌తో కాకుండా సీబిఐతో విచారణ జరిపించాలన్నారు."ఈ అక్రమాల వెనుక నారా లోకేష్ హస్తం ఉంది. 382 స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలు ఎవరికిచ్చారో పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలి. ఫేక్ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు పొందిన వారిపై చర్యలేవీ?. ఇప్పటికీ అక్రమాలను కప్పి పుచ్చే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు?. పచ్చి అబద్దాలతో మంత్రి లోకేష్ అసెంబ్లీని సైతం అవమాన పరిచారు. వైఎస్ జగన్‌కు సవాల్ చేసిన లోకేష్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారు?. డీఎస్సీ అక్రమాల వెనుక వ్యవస్తీకృత నేరం ఉంది. ఒక పక్కా ప్లాన్ ప్రకారమే అక్రమాలు చేశారుజూడో అసోసియేషన్ ఛైర్మన్ భరత్ సాక్షాత్తూ నారా లోకేష్ తోడల్లుడే. ఆ అసోసియేషన్ నుండి పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయి. ఇవన్నీ బయట పడాలంటే సీబిఐతో విచారణ జరపాల్సిందే. మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాల్సిందే. వైఎస్ జగన్‌కి సవాల్ చేసే స్థాయి లోకేష్‌కి లేదు. లోకేష్ ఎమ్మెల్యే కాకముందే నేను ఎంపీ అయ్యాను. లోకేష్‌తో చర్చకు నేను సిద్ధం. కరకట్ట ఇల్లయినా, హైదరాబాదు ఇంటికైనా చర్చకు వస్తా. డేటు, టైం లోకేష్ ప్రకటించాలి" అని మార్గాని భరత్ సవాల్ విసిరారు.

# తల్లిని దూషిస్తే ఏ కొడుక్కయినా రక్తం మరుగుతుంది

అసెంబ్లీ సమావేశాల బ్రేక్ టైంలో.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి ఇద్దరూ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఆయన చాంబర్‌లో కలిశారు. నిన్నటి పరిణామాలపై విచారం వ్యక్తం చేస్తూ.. ప్రభుత్వం అండగా ఉంటుందని స్పీకర్‌కు భరోసా ఇచ్చారు. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని.. ఎవరినీ వదిలపెట్టబోమని స్పష్టం చేశారు.సోమవారం ఉదయం అసెంబ్లీ ఆవరణలో.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారన్నది కాంగ్రెస్ ఆరోపణ. ఈ పరిణామంపై స్పీకర్ గడ్డం ప్రసాద్ సభలో నిన్న కంటతడి పెట్టారు. అయితే స్పీకర్ పట్ల బీఆర్ఎస్ నేతల తీరు అమానుషమని సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర చరిత్రలోనే ఇది చీకటి రోజు అని.. బాధ్యులపై చర్యలు తప్పవంటూ సభలో మాట్లాడారు. ఈ వ్యవహారంలో తదుపరి చర్యలపై ఈ ఉదయం సీఎం రేవంత్‌రెడ్డి న్యాయ నిపుణులతో సమావేశమయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీల వ్యవహారశైలిపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్న అంశంపై న్యాయ నిపుణుల నుంచి సలహాలు తీసుకున్నట్లు సమాచారం. అసెంబ్లీలో తీర్మానం చేసి మండలికి పంపాలని.. ఇద్దరి సభ్యత్వాన్ని రద్దు చేయించే అంశాల్ని ఆయన చర్చిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కేసులు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిలను పోలీసులు ఈ ఉదయం అరెస్ట్ చేశారు. మరోవైపు.. అసెంబ్లీ వద్ద సోమవారం చోటుచేసుకున్న ఆందోళన సందర్భంగా మహిళా పోలీసులతో బీఆర్ఎస్ నేతలు అనుచితంగా ప్రవర్తించారంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మహిళా కమిషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. మహిళా పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం, వారితో అనుచితంగా వ్యవహరించడంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాష్ట్రానికే ఇది చీకటి రోజని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అవమానకర వ్యాఖ్యలు..నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానంగా ఆయన అభిప్రాయపడ్డారు. పార్టీలకు అతీతంగా సభలోని ప్రతి సభ్యుడు ఈ వ్యాఖ్యలను ఖండించాలని కోరారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ క్షమాపణ చెప్పాలని, అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యుడి సభ్యత్వాన్ని శాశ్వతంగా బర్తరఫ్ చేయాలని సీఎం డిమాండ్ చేశారు. శాసనసభ ప్రాంగణంలో తాతా మధు చేసిన వ్యాఖ్యలు సోమవారం తీవ్ర దుమారం రేపాయి. భోజన విరామం తర్వాత శాసనసభ మధ్యాహ్నం 2 గంటలకు సమావేశమైంది. తాతా మధు వ్యాఖ్యలపై సుదీర్ఘ చర్చ జరగాలని సభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదించారు. అప్పటికే బీజేపీ సభ్యులు 22ఏ పై చర్చ చేపట్టాలని పట్టుబట్టారు. ప్లకార్డులతో బైఠాయించారు. బీఏసీలో చర్చ తర్వాత ఈ అంశాన్ని చేపడదామని, స్పీకర్‌కు జరిగిన అవమానంపై చర్చ అత్యంత ముఖ్యమైందని ఆయన పేర్కొన్నారు. ఈ దశలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని మాట్లాడారు. స్పీకర్ పదవి అంత అత్యున్నతమైనది. అన్ని పార్టీల మద్దతుతో ఆ స్థానంలో కూర్చున్న వ్యక్తిని గౌరవించడం అందరి బాధ్యత. సభలో సీఎం అయినా, శాసనసభ్యుడైనా సభాపతికి ఒకే రకమైన అభిప్రాయం ఉంటుంది. అలాంటి స్పీకర్ మనసు ఓ ఎమ్మెల్సీ వ్యాఖ్యల వల్ల గాయపడింది. దీన్ని గడ్డం ప్రసాద్‌కుమార్‌కు జరిగిన అవమానంగానే చూడకూడదు. యావత్ తెలంగాణ సిగ్గుపడే ఘటన ఇది. మనుషులు ప్రయోగించలేని, సభ్య సమాజం సహించలేని భాష వాడి, అత్యంత అవమానకరంగా మాట్లాడిన తర్వాత ఇంతకన్నా చర్చనీయాంశం మరొకటి ఉండదని బీజేపీ గుర్తించాలి. చర్చలో పాల్గొనకుండా బీఆర్ఎస్ దుర్మార్గాలను కాపాడుతున్నారనే అనుమానం ప్రజలకు కలిగేలా వ్యవహరించవద్దు. అసెంబ్లీ సమావేశాలకు ముందు రోజు బీఆర్ఎస్ నాయకుడు ఫాంహౌస్‌లో సమావేశం ఏర్పాటు చేసి తన సభ్యును పురిగొల్పారు. పోలీసులపై దాడి చేసి, సభాపతిని దూషించడమంటే క్షమించరాని నేరం. ఇది అనాలోచిత చర్య కాదు.. తీవ్రమైన నేరం. సభా ప్రాంగణంలో సభాపతితో పాటు కుటుంబ సభ్యులను అవమానించారు. బీఆర్ఎస్ పుట్టినప్పుడు, విజయం సాధించినప్పుడు దళితులనే ఆయుధంగా వాడారు. తెలంగాణ వస్తే దళితుడిని సీఎంను చేస్తానని, దళితులకు మూడెకరాలు భూమి ఇస్తానని నమ్మించి, దళిత బంధు ఇస్తానని నమ్మించిన పార్టీ బీఆర్ఎస్. అధికారంలోకి వచ్చాక దళిత ఉప ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేశారు.

# ఫేక్ ప్రచారాన్ని వాస్తవాలతో సమర్థంగా తిప్పికొట్టాలి

చంద్రబాబు గుర్తుచేశారు. ఎక్కడైనా ఇసుక అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిపోతే కఠినంగా అడ్డుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం విధానాన్ని అస్తవ్యస్తం చేసి, నకిలీ బ్రాండ్లతో ప్రజల ప్రాణాలతో చెలగాటమా డారని విమర్శించారు. ఇప్పుడు మద్యం విక్రయాల్లో పారదర్శకత తీసుకొచ్చామని, ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువకు విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంలో అవకత వకలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు.

ఫేక్ ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టండి..

ప్రభుత్వంపై జరుగుతున్న ఫేక్ ప్రచారాలను వాస్తవాలతో సమర్థంగా తిప్పికొట్టాలని నేతలకు సూచించారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలను ఆన్‌లైన్‌లోనే అందిస్తున్నామని, క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భద్రమైన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని వివరించారు. నియోజకవర్గాల్లోని దీర్ఘకాలిక సమస్యలను సుమోటోగా స్వీకరించి పరిష్కరించాలని, తద్వారా ఎమ్మెల్యేలకు ప్రజల్లో మంచి పేరు వస్తుందని అన్నారు. ప్రజల సమస్యల పట్ల మానవత్వంతో స్పందిస్తే సానుకూల దృక్పథం ఏర్పడుతుందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా భూ వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, 2027 మార్చి నాటికి భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. 'సంజీవని' ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తున్నామని, గత మూడేళ్లుగా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని గుర్తుచేశారు. గత సమావేశంలో ఎమ్మెల్యేలు లేవనెత్తిన అంశాలను సమీక్షించి, 175 నియోజకవర్గాల్లో రూ.20,400 కోట్ల విలువైన 616 అభివృద్ధి పనులను మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు.గొడ్డలి పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈరోజు (మంగళవారం) మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో ప్రజల్లో పాజిటివ్ ప్రచారం, వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టే అంశంపై టీడీపీ నేతలకు.. సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఏపీలో చేసిన అభివృద్ధి - సంక్షేమం గురించి చెప్పుకోవాలని... వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని నిర్దేశించారు. ఫేక్ ప్రచారంతో వైసీపీ చేస్తున్న కుట్రలను సమర్థంగా ఫ్యాక్ట్‌తో తిప్పికొట్టాలని దిశానిర్దేశం చేశారు. అభివృద్ధి - సంక్షేమంలో సోషల్ మీడియా సహా వివిధ మార్గాల్లో అందరినీ భాగస్వామ్యం చేయాలని సూచించారు. వివిధ వర్గాలకు మేలు చేసేలా అమలు చేస్తోన్న ప్రభుత్వ కార్యక్రమాలను ప్రమోట్ చేయాలని ఆదేశించారు. పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం కల్పించేలా చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు.

టీమ్ స్పిరిట్‌తో కౌంటర్లు ఇవ్వాలి..

సీఎం రిలీఫ్ ఫండ్ సహా పెద్దఎత్తున సంక్షేమం అమలు చేస్తున్నామని.. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు సూచించారు. టీడీపీని, కూటమికి చెందిన వారిని ప్రత్యర్థులు విమర్శిస్తే.. వాటికి టీమ్ స్పిరిట్‌తో కౌంటర్లు ఇవ్వాలని ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో జగన్ అండ్ కో విమర్శలు చేస్తే వాటిని వెంటనే తిప్పికొట్టాలని సూచించారు. ప్రత్యర్థులు చేసే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడాన్ని అందరూ బాధ్యతగా తీసుకోవాలని ఆదేశించారు. ఫేక్ ప్రచారం మీదే ఆధారపడి గొడ్డలి పార్టీ రాజకీయం చేస్తోందని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంపై బురద వేసి... తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టేలా వైసీపీ వ్యవహరిస్తోందని ఆగ్రహించారు. ప్రజలకు వాస్తవాలు వివరించడంతోపాటు.. దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడం కూడా రాజకీయాల్లో ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు.

అక్రమాలపై గొడ్డలి పార్టీ ఎందుకు మాట్లాడదు..

లిక్కర్ స్కాం, వివేకా హత్య, ఏపీపీఎస్సీ అక్రమాలపై గొడ్డలి పార్టీ ఎందుకు మాట్లాడదని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. డీఎస్సీపై కుట్రపూరితంగా వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. కుప్పం వెళ్లి టీచర్లను బెదిరించే స్థాయికి గొడ్డలి పార్టీకి చెందిన మీడియా దారుణాలకు ఒడిగట్టిందని విమర్శించారు. ఈ స్థాయిలో దుష్ప్రచారానికి బరితెగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదని స్పష్టం చేశారు. మై టీడీపీ యాప్‌ను పూర్తి స్థాయిలో వినియోచాలని సూచించారు. రాబోయే కాలంలో సోషల్ మీడియా చాలా కీలక పాత్ర పోషించబోతోందని తెలిపారు. పాత పద్ధతుల్లోనే రాజకీయం చేస్తామంటే.. టీడీపీ నేతలు వేగం అందుకోలేరని సీఎం పేర్కొన్నారు.

అన్ని నియోజకవర్గాలూ బెస్ట్ ప్రాక్టీసెస్‌ను అమలు చేయాలి..

అలాగే, ప్రజలకు ప్రభుత్వ, పాలనా సేవల అంశంపై లీడర్‌షిప్ కాన్‌క్లేవ్‌లో సీఎం చంద్రబాబు.. టీడీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. పౌర సేవలు అందించడంలో కొన్ని నియోజకవర్గాలు మంచి ఫలితాలను సాధిస్తున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. అన్ని నియోజకవర్గాలూ బెస్ట్ ప్రాక్టీసెస్‌ను అమలు చేయాలని మార్గనిర్దేశం చేశారు.

ఏడాదికి రూ.1000 కోట్ల ఆదాయం వస్తున్నా వదులుకుని ప్రజలకు ఉచిత ఇసుక ఇస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఎక్కడైనా ఉచిత ఇసుక ఇతర రాష్ట్రాలకు వెళ్తే అడ్డుకోవాలని.. ఏ రీచ్ వద్ద ఎలాంటి పరిస్థితి ఉందో తెలిసిపోతోందని అన్నారు. వైసీపీ హయాంలో మద్యం విధానాన్ని అస్తవ్యస్తం చేసి నకిలీ, జే బ్రాండ్లు విక్రయించారని.. దీంతో 30 వేలమంది ప్రాణాలు విడిచారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు వాటన్నిటినీ నియంత్రించి విక్రయాలను పారదర్శకంగా చేస్తున్నామని అన్నారు. మద్యం టెండర్ల గడువు ముగియబోతోందని... అయినా ప్రస్తుతం ఎన్ని దుకాణాలు ఉన్నాయో వాటిని రెన్యువల్ చేస్తామని వివరించారు. అయితే ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి అదనంగా విక్రయించేందుకు వీల్లేదని స్పష్టం చేశారు.

# 'కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అంతా లోకేశే.. రాజీనామా చేయాల్సిందే"

ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న డీఎస్సీ స్కామ్ అక్రమాలపై తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు.డీఎస్సీ అక్రమాలపై ప్రతి ఇంట్లోనూ చర్చ జరుగుతోంది. అడ్డ దారిలో ఉద్యోగాలు పొందినవారి వివరాలు ప్రతిరోజూ బయటకు వస్తున్నాయి. చంద్రబాబు, లోకేష్ బయటకు వచ్చి ఎందుకు మాట్లాడటం లేదు?.ఇద్దరు మహిళా అధికారులతో మాట్లాడించారు. డీఎస్సీ అక్రమాల నేపథ్యంలో లోకేష్ రాజీనామా చేయాలి. ఏపీలో అమ్మకానికి టీచర్ పోస్టులు అన్నట్టుగా పరిస్థితి మారింది. ఆమాటకొస్తే రాష్ట్రాన్నే అమ్మకానికి పెట్టారు. టీచర్ పోస్టుల అమ్మకం వెనుక కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం అన్నీ నారా లోకేషే.కుంభకోణం చిన్నది కాదు, చేయించింది చిన్నవారు కాదు. మొదట డీఎస్సీలో అక్రమాలు జరగలేదన్నారు.ఇప్పుడేమో అక్కడక్కడా తప్పులు జరిగాయేమో అంటున్నారు. మా దృష్టికి వస్తే విచారణ జరుపుతామని చెప్తున్నారు.ఈ తప్పులు చేసిందీ, చేయించింది చిన్న వ్యక్తులు కాదు. దీనంతటి వెనుక ఉన్నది నారా లోకేషేనని తేలిపోయింది. డీఎస్సీ అక్రమాలు జరిగినందునే సాక్షితోపాటు మిగతా మీడియా సంస్థలు వార్తల్ని ప్రసారం చేస్తున్నాయి. అక్రమాలపై విచారణ జరపమనే మేమూ కోరుతున్నాం. అయితే లోకేష్‌కు వ్యతిరేకంగా విచారణ జరుగుతుందని ఎలా నమ్మాలి?.స్కాం జరిగినప్పుడు ఎవరు చేశారు? ఎలా చేశారో బయటకు తీయాలి. ఏదైనా తప్పులను చూపిస్తే దాన్ని కప్పి పుచ్చే ప్రయత్నం చేస్తున్నారు.మీడియా విచారణ చేస్తే కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. సోషల్ మీడియాను సెన్సార్ షిప్ చేయటం దుర్మార్గం. ఏపీలో అప్రకటిత ఎమర్జన్సీ అమలవుతోంది.స్పోర్ట్స్ కోటాలో అధికభాగం టీచర్ పోస్టులను అమ్మేసుకున్నారు.బంగారు పతకం సాధించిన దుర్గయ్యకు పోస్టు ఎందుకు రాలేదు?. నవీన్ అనే టాపర్ పేరు లిస్టులో పెట్టి, తర్వాత ఎందుకు తీసేశారు?. దీనిపై నవీన్ హైకోర్టుకు వెళ్లడంతో అక్రమాల డొంక కదిలింది. నవీన్ ఇష్యూపై అసెంబ్లీలో చంద్రబాబు, లోకేష్ వేర్వేరు ప్రకటనలు చేశారు.డీఎస్సీ ప్రశ్నాపత్రం తయారీలో నవీన్ పాల్గొన్నాడు.పేపర్ లీక్ అయింది. ప్రశ్నలను అమ్ముకున్నారు.120 ప్రశ్నలను రూ.3 లక్షల చొప్పున అమ్ముకున్నారు. అనేక అంశాలపై ఆధారాలు ఉన్నాయి. క్రీడా సంఘాల నుండి ఫేక్ సర్టిఫికేట్ తెచ్చి టీచర్ పోస్టులు అమ్మేసుకున్నారు. ఫేక్ టీచర్లు విద్యార్థులకు ఏం చదువులు చెప్తారు?.అర్హులకు అన్యాయం చేస్తే వారి జీవితాలు ఏం కావాలి?.డీఎస్సీలో అక్రమాలు చేసిన వారు జైల్లో ఉండాలి. బాధ్యత కలిగిన మంత్రి లోకేష్ వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. వాస్తవాలు మాట్లాడకుండా నోరు పారేసుకుంటున్నారు. సవాల్ చేసే లోకేష్ శాసనమండలికి వచ్చి ఎందుకు సమాధానం చెప్పలేదు?. జూడో సర్టిఫికేట్లను ఫోర్జరీ చేసిన నలుగురికి ఉద్యోగాలు ఇచ్చారు.వారు ఇచ్చిన సర్టిఫికేట్లు ఫోర్జరీ అని తెలిసినా వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు?. టెట్ క్వాలిఫై కాకపోయినా ఉద్యోగాలు ఎలా ఇచ్చారు?. దొంగల ముఠాలాగా వ్యవహరిస్తున్నారు.రేపు విచారణ జరిగితే అధికారులు కూడా తప్పించుకోలేరు. తప్పు జరిగినా బరితెగించి మాట్లాడుతున్నారు.మేము బయట పెట్టిన కేస్ స్టడీస్‌కు మంత్రి నారా లోకేష్ సమాధానం చెప్పాలి. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలి. ఇతర రాష్ట్రాల్లో తప్పులు చేసిన వారు జైలు పాలయ్యారు. హర్యానాలో అప్పటి సీఎం, ఆయన కుమారుడు జైలు పాలయ్యారు. చంద్రబాబు, లోకేష్ డీఎస్సీ పారదర్శకంగా జరిగిందని చెప్తున్నారు.

# సోషల్ మీడియాను ఎంతమంది యాక్టివ్ గా వాడుతున్నారు?

'పొలిటికల్ కమ్యూనికేషన్ అండ్ పబ్లిక్ ఓరియంటేషన్' అనే అంశంపై మాట్లాడుతూ, ఆయన నేరుగా సభికులను "మీలో ఎంతమంది సోషల్ మీడియాను చురుకుగా వినియోగిస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నతోనే సాంకేతికతను రాజకీయ ప్రచారానికి వాడుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. "సోషల్ మీడియానే కదా అని తేలిగ్గా తీసుకోవద్దు. దీనిపై చాలా సీరియస్‌గా ఉండాలి" అని లోకేశ్ నేతలకు స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయాలని ఆయన సూచించారు. చిన్న స్థాయి నాయకులైన ఏఎంసీ, కార్పొరేషన్ ఛైర్మన్లు కూడా తాము చేస్తున్న పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తున్నారని గుర్తుచేశారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీని ఆయన ఉదాహరణగా చూపారు. ప్రధాని మోదీ సైతం తన సందేశాలను సెల్ఫీ వీడియోల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నారని లోకేశ్ పేర్కొన్నారు. తాను కూడా సుజ్లాన్ విండ్ ప్రాజెక్టు శంకుస్థాపన, డీఎస్సీపై జరుగుతున్న దుష్ప్రచారం వంటి అంశాలపై సెల్ఫీ వీడియోలు తీసి వాస్తవాలను ప్రజల ముందు ఉంచానని తెలిపారు. విషయం చిన్నదైనా, పెద్దదైనా ప్రజలకు నిజాలు తెలియజేయాల్సిన బాధ్యత నేతలపై ఉందని అన్నారు.ప్రతిపక్షాల తీరుపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షం పని కేవలం ప్రభుత్వంపై బురదజల్లడమేనని, వారి దుష్ప్రచారాన్ని సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు తమ నాయకుడు 'జగన్ మావిగన్' అంటే గుడ్డిగా సమర్థిస్తున్నారని, కానీ టీడీపీ అలా కాకుండా వాస్తవాలతో ప్రజల్లోకి వెళ్లాలని చెప్పారు. అమరావతిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని, ఈ విషయాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు.తమ పార్టీ నేతలు సోషల్ మీడియాను సమర్థంగా వినియోగించాలని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి, తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ (ఙూా వీఱఅఱరవతీ చీుఱుఱ ాశీఙవంఙ్త్ర) దిశానిర్దేశం చేశారు. సోషల్ మీడియానే కదా అని తేలిగ్గా తీసుకోవద్దని... ఈ విషయంపై సీరియస్‌గా ఉండాలని ఆదేశించారు. ఈరోజు (మంగళవారం) మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో రెండో రోజు లీడర్ షిప్ కాంక్లేవ్‌లో పొలిటికల్ కమ్యూనికేషన్ అండ్ పబ్లిక్ ఓరియంటేషన్ అంశంపై లోకేశ్ మాట్లాడారు. ఎంతమంది నాయకులు సోషల్ మీడియాను యాక్టివ్‌గా వినియోగిస్తున్నారని అడిగారు.ఏఎంసీ, కార్పొరేషన్ ఛైర్మన్లు కూడా తాము చేసిన పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నారని లోకేశ్ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని, ఓపెన్‌గా మాట్లాడాలని దిశానిర్దేశం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా సోషల్ మీడియా ద్వారా సెల్ఫీ వీడియోలతో తన సందేశాన్ని తెలియజేస్తున్నారని అన్నారు. తాను కూడా సుజ్లాన్ విండ్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశానని, డీఎస్సీపై దుష్ప్రచారంపై సెల్ఫీ వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశానని తెలిపారు.ఈ విషయం చిన్నదైనా, పెద్దదైనా ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని లోకేశ్ సూచించారు. వైసీపీ పని ఎప్పుడూ తమ ప్రభుత్వంపై బురదజల్లడమేనని విమర్శించారు. జగన్ అండ్ కో దుష్ప్రచారాన్ని సోషల్ మీడియా వేదిక ద్వారా ఎప్పటి కప్పుడు తిప్పికొట్టాలని ఆదేశించారు. పార్టీ ఆదేశాలు, కార్యక్రమాలపై సోషల్ మీడియా టీమ్స్ ఎప్పటికప్పుడు స్పందించాలని మార్గనిర్దేశం చేశారు. జగన్ మావిగన్ అంటే వైసీపీ నేతలు, కార్యకర్తలు గుడ్డిగా సమర్థిస్తున్నారని ఎద్దేవా చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కచ్చితంగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.శాసనసభ వేదికగా ప్రతిపక్షాన్ని ఎదుర్కొలేక కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర డ్రామాలకు తెరలేపిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పరిపాలనా వైఫల్యాలు, '420' హామీలు సహా అన్ని ప్రజా సమస్యలపై శాసనసభలో ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని, ప్రతీ అంశంపైనా స్పష్టమైన సమాధానాలు రాబడతామని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా సమస్యలు సభలో చర్చకు రాకుండా తప్పించుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి చిల్లర వేషాలు వేస్తోందని, ఈ పరిణామాలన్నింటినీ ప్రజలందరూ నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెదిరింపులకు భయపడేవారు బీఆర్ఎస్‌లో ఎవరూ లేరని కేటీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై జరుగుతున్న దాడి, అరెస్టుల అంశంపై శాసనమండలిలో ఖచ్చితంగా చర్చ జరగాలని డిమాండ్ చేశారు. తమ పార్టీ నాయకురాళ్లపై జరిగిన దాడికి, బనాయించిన కేసులకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందేనని తేల్చిచెప్పారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ శ్రేణులు కుట్రపూరితంగా హత్యాయత్నం చేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి పేరుతో కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని మండిపడ్డారు. ఫాంహౌస్‌కు వెళుతున్న తమను అరెస్ట్ చేసి బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.కేసీఆర్ నివాస ప్రాంగణం వరకు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు ఎలా అనుమతించారని కేటీఆర్ ప్రశ్నించారు. తమ సొంత ఇంటికి తాము వెళుతుంటే పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారో డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ శ్రేణుల దాడులను పట్టించుకోకుండా బీఆర్ఎస్ నేతలను మాత్రమే పోలీసులు లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. ప్రజల దృష్టిని ప్రభుత్వ వైఫల్యాల నుంచి మళ్లించేందుకే డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని అన్నారు. "డైవర్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ తప్ప రేవంత్‌రెడ్డికి మరో విద్య తెలియదు" అని వ్యాఖ్యానించారు.అసెంబ్లీ సమావేశాల సమయాన్ని ప్రజా సమస్యలపై ఉపయోగించాలని కేటీఆర్ సూచించారు. కేసీఆర్, బీఆర్ఎస్ నేతలను విమర్శించేందుకు సభను ఉపయోగించుకోవడం సరికాదన్నారు. ఇందుకోసం ఒక రోజు కేటాయించి.. మిగిలిన రోజుల్లో ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు.దళితులపై ప్రభుత్వానికి నిజమైన ప్రేమ ఉంటే దళిత, గిరిజన డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని కేటీఆర్ కోరారు. దళితబంధు కింద ఒక్కొక్కరికి రూ.12 లక్షలు ఇస్తామని చెప్పి.. కనీసం రూ.12 పైసలు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.

నంద్యాల సీమకిరణం కర్నూలు తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



# భక్తిశ్రద్ధలతో మహాగణపతి వేడుకలు చేసుకోవడంపై యువత శ్రద్ధ చూపాలి

పాండురంగ స్వామి పరివార్ మరియూ హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ



**వెల్దుర్తి, సెప్టెంబర్ 08, (సీమకిరణం న్యూస్) :** వెల్దుర్తికేంద్రంలోపురాణ ఇతిహాసాల ప్రకారం మహాగణపతి అంటేనే ఎంతో క్రమశిక్షణకు నియమనిష్టలకు తల్లిదండ్రుల మీద ప్రేమా ఆప్యాయతలకు మహాగణపతి ప్రతిక అని, మంచి కోసం పోరాడడం, మరియు దైవ గ్రంథాల రచన ఒక మహోన్నతమైన జ్ఞానానికి ప్రతీక అటువంటి మహాగణపతిని పూజించడం ఆయనకు మండపాలు కట్టి విగ్రహాలు పెట్టి ఆరాధించడం హిందూ సాంప్రదాయం ప్రకారం చాలా గొప్ప విషయం ఆ విధంగా చేసి గణనాథుని ప్రసన్నం చేసుకోనే సదవకాశాన్ని యువతరం అంది పుచ్చుకోవచ్చు అని ఎంతో భక్తిశ్రద్ధలతో మహాగణపతిని ఉపాసిస్తే అనేకమైనటువంటి శుభమైన విషయాలు వారిజీవితాల్లోజరుగుతాయని హెల్పింగ్ అండ్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహనాయుడు అన్నారు .కానీ నేటి యువతరం మహాగణపతిని పూజించే విషయంలో కొన్ని వింత పోకడలకు పోవడం దురదృష్టకరమని చేసిన కష్టం బూడిద పాలు చేసుకుంటున్నారని పాండురంగ పరివార్ మరియు హెల్పింగ్ హాండ్ సేవా సంస్థ అధ్యక్షులు హరిసింహనాయుడు తెలిపారు. వినాయక మండపాల దగ్గర భక్తిశ్రద్ధలతో చాలామంది పూజలు చేసి గణేషుని ప్రసన్నం చేసుకుంటున్నారని, అదే సమయంలో కొందరు ఆకతాయిలు చేస్తున్న వికృత చేష్టల వలన మొత్తం హిందూ సమాజానికే తలవొంపులుగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వినాయక చవితి పండుగ రోజు ఏ విధంగా అయితే మహాగణపతిని భక్తిశ్రద్ధలతో పూజించి ఆరాధించి శ్రద్ధతో కొలుస్తారో అదేవిధంగా నిమజ్జనం రోజు కూడా భక్తిశ్రద్ధలతో గణేష్ ని పూజించి నిమజ్జనం చేసుకోవాలని, మద్యం మత్తులో వికృత చేష్టలు, వింత నృత్యాలు చేస్తూ పలువురికి అసహ్యం కలిగించే లాగా కోడిగుడ్లతో రసాయన రంగులతో దాడి చేసుకోవడం భయంకరమైన శబ్దాలతో బాణసంచా పేలుస్తూ అసభ్యకరమైన పాటలకు అసభ్యకరమైన వికృత నృత్యాలు చేయడం సమంజసం కాదని ఎంతోమంది పెద్దలు చెబుతున్న మాటలను యువతరం మనసుల్లోకి తీసుకోవాలని, ఇటువంటి వికృత చేష్టలు మానుకొని భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజించి మహాగణపతి ఆశీస్సులు అందుకొని తమకు, తమ కుటుంబాలకు మేలు జరిగే విధంగా యువతరం పాటుపడాలని కోరారు. ఎంతో ఖర్చు చేసి ఎంతో కష్టపడి మహాగణపతిని స్థాపించుకొని ఆయన ఆశీర్వాదం అందుకోకుండానే మద్యం మత్తులో వికృత చేష్టలు చేసి మహా గణనాథుని కోపానికి గురి అవుతున్నారని గణేష్ నిమజ్జనానికి వెళుతున్న యువతరాన్ని తలుచుకొని తల్లిదండ్రులు ప్రమాదకరమైన కార్యక్రమానికి వెళు తున్నట్లు బాధపడుతున్నారని, తల్లిదండ్రుల, మీద గురువు దైవాలు మీద శ్రద్ధ ఉంచి గణపతి వేడుకలను అందరూ మెచ్చుకునేలా యువతరం నడిపించి చూపించాలని స్వామి ఆశీస్సులు అందుకోవాలని ఈ సందర్భంగా పాండురంగ పరివార్ మరియు హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హరిసింహనాయుడు మరియూ వివిధ భక్తి సమాజాలకు చెందిన హిందూ పెద్దలు కోరారు. ఈ కార్యక్రమంలో హరి సింహ నాయుడు, వైద్యం రామనాయుడు, నాగేశ్వరరావు ,రామకృష్ణ తదితర హిందూ మత పెద్దలులు పాల్గొన్నారు..

# అధిక లాభాల ఆశే... సైబర్ మోసగాళ్ల ఆయుధం!

ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో సైబర్ ఉచ్చు...

అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ పిలుపు!

వాట్సాప్, టెలిగ్రామ్, సోషల్ మీడియాలో వచ్చే పెట్టుబడి లింకులను నమ్మవద్దు

అధిక లాభాల ఆశ చూపి సైబర్ మోసాలకు పాల్పడుతున్న నేరగాళ్లు

సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలి

-- కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరిక

**కర్నూలు క్రైమ్, సెప్టెంబర్ 08, (సీమకిరణం న్యూస్):** హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ పేరుతో లేదా ఆ సంస్థ లోగోను ఉపయోగించి సోషల్ మీడియా, వాట్సాప్, టెలిగ్రామ్‌లలో ప్రచారం చేస్తున్న నకిలీ ఇన్వెస్ట్‌మెంట్ యాప్స్, ఏపీకే ఫైల్స్, అనుమానాస్పద లింకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు ప్రజలను ఆకర్షించేందుకు మొదట చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టించి, యాప్‌లో అధిక లాభాలు వచ్చినట్లు చూపిస్తారని తెలిపారు. కొంత మొత్తాన్ని ఉపసంహరించుకునే అవకాశం కల్పించడం ద్వారా బాధితుల్లో నమ్మకం పెంచుతారని వివరించారు. అనంతరం పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టేలా ప్రోత్సహించి, డబ్బు ఉపసంహరించుకోవాలంటే ట్యాక్స్, ఛార్జీలు, ఇతర కారణాల పేరుతో మరింత డబ్బు చెల్లించాలని చెప్పి మోసాలకు పాల్పడుతున్నారని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియా, వాట్సాప్, టెలిగ్రామ్ ద్వారా వచ్చే అనుమానాస్పద ఇన్వెస్ట్‌మెంట్ లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దని సూచించారు. తెలియని ఏపీకే ఫైల్స్ లేదా యాప్స్‌ను మొబైల్ ఫోన్లలో ఇన్‌స్టాల్ చేసుకోవద్దని హెచ్చరించారు. పెట్టుబడి యాప్ లేదా సంస్థ అధికారికమైనదో కాదో ముందుగా నిర్ధారించుకోవాలని, సంబంధిత సంస్థకు సంబంధించిన సెబీ (రాజుదీ×) రిజిస్ట్రేషన్ వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని తెలిపారు. అధిక లాభాలు, తక్కువ సమయంలో భారీ ఆదాయం లేదా గ్యారంటీడ్ రిటర్న్ ఇస్తామని



చెప్పేవారి మాటలను నమ్మవద్దని ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. పెట్టుబడి పెట్టే ముందు పూర్తి అవగాహనతో, అధికారిక సమాచారం ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ మోసానికి గురైన బాధితులు ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, అలాగే జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని జిల్లా ప్రజలకు సూచించారు.

# డోన్ లో 25 సెల్ ఫోన్ దొంగల ముఠా అరెస్ట్,40 లీటర్ల నాటుసారాయితో పాటు

రెండు కార్లను స్వాధీనం





**డోన్ టౌన్, సెప్టెంబర్ 08,(సీమ కిరణం న్యూస్):** డోన్ బేతంచెర్ల రోడ్డులోని సుంకులమ్మ గుడి సమీపంలో మంగళవారం ఉదయం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో భారీగా చోరీ సొత్తు, నాటుసారాయి పట్టు బడినట్లు డోన్ టౌన్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి 25 సెల్‌ఫోన్లు, రూ. లక్ష నగదు, 40 లీటర్ల నాటుసారాయితో పాటు రవాణాకు ఉపయోగించిన రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... డోన్ టౌన్ సీఐ ఇంతియాజ్ బాష ఆధ్వర్యంలో ఎస్ఐలు జి. శరత్ కుమార్ రెడ్డి, ఎం. నరేంద్ర కుమార్ మరియు పోలీస్ సిబ్బంది కలిసి మంగళవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో సుంకులమ్మ గుడి వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో బేతంచెర్ల రోడ్డు వైపుగా వస్తున్న ఏపీ-10-ఏ కె-3535 (హోండా), టిఎస్-07-జివి-5216 (మారుతి స్విఫ్ట్) నంబర్లు గల రెండు కార్లను పోలీసులు అడ్డుకున్నారు. కార్లలో ఉన్న నలుగురు వ్యక్తులు పోలీసులను చూసి భయపడి పారిపోవడానికి ప్రయత్నించగా, అలర్ట్ అయిన పోలీస్ సిబ్బంది వారిని చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి తమదైన శైలిలో విచారించగా, వారు పట్టణంలో పలు సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడినట్లు, అలాగే అక్రమంగా నాటుసారాయి రవాణా చేస్తున్నట్లు అంగీకరించారు. అరెస్ట్ అయిన నిందితుల వివరాలు: గారడి పవన్ కుమార్ (23), చిగురుమానుపేట, డోన్ టౌన్.. గారడి ప్రవీణ్ (23), ఎల్బీనగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ.. గారడి సురేష్ (24), చిగురుమానుపేట, డోన్ టౌన్.. షేక్ మాబు షుభాని (ఈయన సిసిఎల్ (మైనర్) కావడంతో చట్టప్రకారం డిటెన్షన్ చర్యలు చేపట్టారు). నిందితుల నుంచి సుమారు రూ. 1,20,000/- విలువచేసే 25 సెల్‌ఫోన్లు, లక్ష రూపాయల నగదు, 40 లీటర్ల నాటుసారాయి, మరియు నేరానికి ఉపయోగించిన రెండు కార్లను సీజ్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఇంతియాజ్ బాష తెలిపారు.

# గుడ్‌న్యూస్.. ఇక గూగుల్ పే, ఫోన్‌పే అక్కర్లేదు.. ఇక వాట్సాప్ నుంచే అన్నీ..!

ఔప్తుఫ్‌రాజూజూ: ఈ ఫీచర్ ఒకేసారి చెల్లింపులు చేయడానికి మాత్రమే పరిమితం కాదు. గతంలో చెల్లించిన బిల్లులు పేమెంట్స్ హోమ్ విభాగంలో కనిపిస్తాయని, దీనివల్ల వినియోగదారులు వాటిని మరింత త్వరగా యాక్సెస్ చేయగలరని వాట్సాప్ చెబుతోంది. బిల్లులను ముందుగానే పొందవచ్చు. అలాగే వినియోగదారులు గత. వాట్సాప్ భారతదేశంలో కొత్త బిల్లు చెల్లింపు ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. దీని ద్వారా వినియోగదారులు తమ రోజువారీ గృహ, యుటిలిటీ బిల్లులను నేరుగా మెసేజింగ్ యాప్‌లోనే కనుగొని, నిర్వహించుకుని, చెల్లించవచ్చు. ప్రకటన ప్రకారం, గతంలో భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ (దీదీూా)గా పిలిచే భారత్ కనెక్ట్ నెట్‌వర్క్ ద్వారా ఈ ఫీచర్ పనిచేస్తోంది. ఇది 30 కేటగిరీలలోని 22,722 బిల్లుదారులకు యాక్సెస్‌ను అందిస్తుంది. ఈ యాక్సెస్ ప్రక్రియను భారతదేశం అంతటా దశలవారీగా నిర్వహిస్తున్నారు. అలాగే రాబోయే వారాల్లో ఇది ఆండ్రాయిడ్, ఐఓఎస్ రెండింటిలోనూ వినియోగదారులకు అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు.

### వాట్సాప్ ద్వారా ఏ బిల్లులు చెల్లించవచ్చు?

తరచుగా ఉపయోగించే అనేక చెల్లింపు వర్గాలను వాట్సాప్‌లోకి తీసుకురావడానికి ఈ కొత్త సర్వీస్‌ను రూపొందించారు. వినియోగదారులు ఈ క్రింది సేవలకు సంబంధించిన బిల్లులను యాక్సెస్ చేయవచ్చు.

### WhatsAppలో బిల్లు చెల్లింపులను ఎలా యాక్సెస్ చేయాలి?

బిల్లు చెల్లింపు ఎంపికను వాట్సాప్ హోమ్ స్క్రీన్ నుండి నేరుగా యాక్సెస్ చేయవచ్చు.గుడ్‌న్యూస్.. ఇక గూగుల్ పే, ఫోన్‌పే అక్కర్లేదు.. ఇక వాట్సాప్ నుంచే అన్ని..!

# ఈవీ లేదా సీఎన్‌జీ కార్.. మైలేజ్, మెయింటెనెన్స్ ఖర్చుల్లో ఏది బెస్ట్?

ఈవీ లేదా సీఎన్జీ విషయంలో మీ నిర్ణయాన్ని కేవలం మైలేజీ ఆధారంగా తీసుకోకండి. మీరు రోజూ నడిపే కిలోమీటర్ల సంఖ్య, ఛార్జింగ్ లేదా జచీ+ స్టేషన్‌ను కనుగొనడంలో ఉన్న సౌలభ్యం, మీ కారు జీవితకాలం వంటి అంశాలను పరిగణించండి. ఈవీలతో. భారతదేశంలో తొలిసారిగా పెట్రోల్ కార్ల అమ్మకాలను సీఎన్‌జీ, హైబ్రిడ్, ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాలు అధిగమించాయి. ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఫాడా) ప్రకారం, భారతదేశ చరిత్రలో తొలిసారిగా, ప్యాసింజర్ వాహన విభాగంలో ప్రత్యామ్నాయ ఇంధనాలైన సీఎన్‌జీ, హైబ్రిడ్, ఈవీల వాటా ఆగస్టు 2026 నాటికి 41.95 శాతానికి చేరుకుని, పెట్రోల్ (40.85%) వాటాను అధిగమించింది. భారతదేశంలో ఎలక్ట్రిక్, జచీ+ కార్లు ప్రజాదరణ పొందుతున్నాయి. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల కారణంగా కొనుగోలుదారులు ప్రతి నెలా తక్కువ నిర్వహణ ఖర్చు అయ్యే కార్ల కోసం చూస్తున్నారు. అయితే, మీకు ఏ జుఎ లేదా జచీ+ కారు ఉత్తమమైనది? దీని సమాధానం మీ రోజువారీ డ్రైవింగ్, ఛార్జింగ్ సౌకర్యాలు, మీరు కారును ఎంతకాలం ఉంచుకోవాలనుకుంటున్నారు అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది.

### దేనికి నిర్వహణ ఖర్చులు తక్కువగా ఉంటాయి?

ఎంజీ మోటార్ ఇండియా ప్రకారం, ఇంట్లో ఛార్జింగ్ చేసుకునే సౌకర్యంతో ఒక ఈవీని నడపడానికి అయ్యే సాధారణ ఖర్చు కిలోమీటరుకు సుమారు ె్జూ.1-2.5 వరకు ఉంటుంది. పబ్లిక్ ఛార్జింగ్ సౌకర్యం ఉంటే ఈ ఖర్చు కిలోమీటరుకు ె్జూ.3.5-7 వరకు పెరగవచ్చు. మరోవైపు, ఒక సీఎన్‌జీ కారును నడపడానికి అయ్యే ఖర్చు సాధారణంగా కిలోమీటరుకు సుమారు రూ.2.5-4.5 వరకు ఉంటుంది. అసలు ఖర్చు అనేది కారు మైలేజ్, సీఎన్‌జీ ధర, విద్యుత్ ఛార్జీలు, డ్రైవింగ్ శైలిపై ఆధారపడి ఉంటుంది. దీని అర్థం, ఇంట్లో ఛార్జింగ్ సౌకర్యం ఉండి, కారును తరచుగా నడిపితే, దీర్ఘకాలంలో ఈవీ మరింత పొదుపుగా ఉండవచ్చు.

### BaaSతో ఎలక్ట్రిక్ కారు డ్రైవింగ్ ఖర్చులు:

ప్రస్తుతం టాటా పంచ్ ఈవీ ధర రూ.9.7 లక్షలు (దాదాపు వి1.7 మిలియన్ యూఎస్డీ). బ్యాటరీ ఫైనాన్సింగ్ ప్లాన్‌తో దీనిని సుమారు రూ.6.5 లక్షల (దాదాపు వి1.5 మిలియన్ యూఎస్డీ) ప్రారంభ ధరకే ఇంటికి తీసుకురావచ్చు. అదేవిధంగా మారుతి ఇ-విటారా ధర కూడా సుమారు రూ.5-రూ.6 లక్షలకు (దాదాపు వి1.5 మిలియన్ యూఎస్డీ) తగ్గుతుంది. ఈ గణనీయమైన ధర తగ్గింపునకు కారణం బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ (దీఋూ). దీఋూ మోడల్ ప్రారంభ ఖర్చును తగ్గిస్తుంది. కానీ దీనితో పాటు నెలవారీ బ్యాటరీ అద్దెలు, కనీస కిలోమీటర్ల అవసరాలు, ఇతర ఫైనాన్సింగ్ బాధ్యతలు కూడా ఉంటాయి. దీఋూ మోడల్ నెలకు కిలోమీటరుకు రూ.3-4 వసూలు చేస్తుంది. మరోవైపు, పెట్రోల్ మోడళ్ల కంటే సీఎన్‌జీ కార్ల ధర సుమారు రూ.1 లక్ష ఎక్కువగా ఉంటుంది.

### విద్యుత్ వాడకపోయినా ఛార్జీ చెల్లించాలా?

దీఋూ మోడల్‌లో, మీరు కారు నడపకపోయినా కూడా, కంపెనీ లేదా దాని ఫైనాన్స్ భాగస్వామి నిర్దేశించిన కనీస నెలవారీ రుసుమును (కనీస నెలవారీ రుసుము / అద్దె) మీరు చెల్లించాల్సి ఉంటుంది. మీరు డ్రైవ్ చేసినా చేయకపోయినా, చాలా కంపెనీలు ప్రతి కిలోమీటరుకు ఛార్జీతో పాటు, నెలకు కనీస కిలోమీటర్ల వినియోగాన్ని తప్పనిసరి చేస్తాయి. ఉదాహరణకు, సిట్రోయెన్ నెలకు 2,000 కి.మీ., మారుతి ఇ-విటారాకు 1,800 కి.మీ., ఎంజీ 1,500 కి.మీ. వరకు ఛార్జ్ చేస్తాయి. అయితే, ఇది ఫైనాన్స్ కంపెనీ, కారు, మోడల్‌ను బట్టి మారవచ్చు.

### నిర్వహణలో ఎవరు ముందున్నారు?

జుఎలకు ఇంజిన్ ఉండదు. అందుకే వాటికి ఇంజిన్ ఆయిల్, స్పార్క్ ప్లగ్‌లు, క్లచ్ లేదా ఎగ్జాస్ట్ సిస్టమ్ వంటి భాగాలు అవసరం ఉండదు. దీనివల్ల సాధారణ నిర్వహణ తగ్గుతుంది. జచీ+ కారులో, ఇంజిన్‌తో పాటు జచీ+ సిస్టమ్‌కు కూడా క్రమానుగత తనిఖీ, సర్వీసింగ్ అవసరం.

### EVని ఎవరు కొనాలి?

మీ ఇల్లు లేదా పని చేసే చోట ఛార్జింగ్ సౌకర్యాలు ఉంటే, మీ రోజువారీ డ్రైవింగ్ షెడ్యూల్ స్థిరంగా ఉంటే, మీ ప్రయాణంలో ఎక్కువ భాగం నగరంలోనే ఉంటే, మీకు తక్కువ నిర్వహణ అవసరమైతే, మీరు మీ కారును చాలా సంవత్సరాలు ఉంచుకోవాలనుకుంటే ఒక జుఎ మీకు మంచి ఎంపిక కావచ్చు.

### CNG ఎవరు కొనాలి?

మీకు ఛార్జింగ్ సౌకర్యాలు అందుబాటులో లేకపోతే సమీపంలో జచీ+ స్టేషన్లు సులభంగా లభించి ఉంటే, మీరు తరచుగా ఎక్కువ దూరం ప్రయాణిస్తుంటే, మీరు త్వరగా ఇంధనం నింపుకుని మీ ప్రయాణాన్ని కొనసాగించాలనుకుంటే జచీ+ కారు ఒక మంచి ఎంపిక కావచ్చు. సీఎన్‌జీ సులభంగా అందుబాటులో ఉంటే జచీ+ మరింత మంచి ఎంపిక కావచ్చు.

# కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ

డాక్టర్ రాహుల్



**ప్యాపిలి, సెప్టెంబర్ 8 (సీమ కిరణం న్యూస్):** ప్యాపిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ రాహుల్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. కుష్టు వ్యాధి లక్షణాలు, వ్యాధి నివారణ, చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. చర్మంపై స్పర్శ తెలియని మచ్చలు, మొద్దుబారడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని డాక్టర్ రాహుల్ సూచించారు. కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి క్రమం తప్పకుండా చికిత్స పొందితే పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా వారికి అండగా నిలవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హోమియోపతి డాక్టర్ రాజా రావు, ఆరోగ్య విద్య బోధకుడు రాఘవేంద్ర గౌడ్, మనోహర్ రెడ్డి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో మెనూ ఉల్లంఘనపై

డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్ ఆగ్రహం





**ప్యాపిలి, సెప్టెంబర్ 8 (సీమ కిరణం న్యూస్):** మండల పరిధిలోని జలదుర్గం జెడ్పీ ఉన్నత పాఠశాలను మంగళవారం డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్ సందర్శించి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మెనూలో పల్లి చట్నీ ఉండాల్సి ఉండగా, దానికి బదులుగా పచ్చిమిరపకాయలు, ఉప్పు, కారం, టమాటాలతో పచ్చడి తయారు చేసినట్లు గుర్తించారు. పచ్చడిలో కారం కూడా అధికంగా ఉండటంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా పాటించాలని, మెనూలో మార్పులు చేయడం సరికాదని వంట నిర్వాహకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతమైతే రికార్డుల ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందేలా చూడాలని ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచిస్తూ మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ప్రోత్సహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాలని ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వర్ణ గ్రామ సిబ్బంది హాజరును పరిశీలించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన ఆన్‌లైన్ చేయాలని సిబ్బందికి సూచించారు.

# కోలాటాల సందడితో ఘనంగా ముగిసిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు





**ప్యాపిలి, సెప్టెంబర్ 8 (సీమ కిరణం న్యూస్):** ప్యాపిలి మండలం హుసేనాపురం గ్రామంలో సెప్టెంబర్ 4 నుంచి 8 వరకు నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. త్రైత శాఖము-48లో భాగంగా, త్రిమత ఏకైక గురువు, త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, భజనలు, కోలాటం తదితర కార్యక్రమాల మధ్య శ్రీకృష్ణుని ప్రతిమను గ్రామంలో పురవీధులో పల్లకి సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక హుసేనాపురం శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు దామోదర్ నాయుడు, బావి పల్లె లింగన్న ,సుధాకర్ నాయుడు, శివ ప్రసాద్, మధు, రమేష్, జమాల్ బాషా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చోరీకి గురైన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ రికవరీ



**కర్నూలు క్రైమ్, సెప్టెంబర్ 08, (సీమకిరణం న్యూస్):** కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి గురైన రూ.4.50 లక్షల విలువైన రాయల్ ఎన్‌ఫీల్డ్ జీటీ 650 సీసీ బైక్‌ను పోలీసులు రికవరీ చేసి యజమానికి అప్పగించారు. వివరాల్లోకి వెళితే... సంతోష్ నగర్ రోడ్ నంబర్-1లో నివాసం ఉంటున్న కురువ తిరుమలేష్ (43), ఫోటోగ్రాఫర్, తన ఇంటి ముందు రాయల్ ఎన్‌ఫీల్డ్ జీటీ (ఙూ 40 ఖు 7219) 650 సీసీ బైక్‌ను పార్కింగ్ చేసి ఉంచారు. ఈ బైక్ విలువ సుమారు రూ.4,50,000 ఉంటుందని పోలీసులు తెలిపారు. గత నెల 29వ తేదీన ఇద్దరు 16 సంవత్సరాల మైనర్ బాలురు బైక్‌ను చోరీ చేసి తీసుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించిన నాలుగో పట్టణ సీఐ విక్రమసింహ, చోరీకి పాల్పడిన ఇద్దరు మైనర్లను గుర్తించారు. సీఐ ఆదేశాల మేరకు ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి, పోలీసు సిబ్బందితో కలిసి చర్యలు చేపట్టి వారి వద్ద నుంచి చోరీకి గురైన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. రికవరీ చేసిన బైక్‌ను సంబంధిత యజమాని కురువ తిరుమలేష్‌కు పోలీసులు అప్పగించారు.

# 11న గణేష్ మండపాల నిర్వాహకులతో అధికారుల సమావేశం



**డోన్ టౌన్, సెప్టెంబర్ 08,(సీమ కిరణం న్యూస్):** ఈ నెల 11వ తేదీ శుక్రవారం సాయంత్రం 4:00 గంటలకు స్థానిక వెంకటాచల మినీ ఫంక్షన్ హాల్ నందు గణేష్ మండపాల నిర్వాహకులకు, ప్రభుత్వ అధికారులతో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు శ్రీ గణేష్ మహోత్సవాన్ని కేంద్ర సమితి ప్రతినిధులు తెలిపారు. మంగళవారం నిర్వహించిన సమితి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి డోన్ పట్టణ అధ్యక్షుడు కోట్రికే వెంకట ఫణి రాజ్, ప్రధాన కార్యదర్శి సందు వెంకటరమణ, హనుమంతు రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలను పట్టణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈనెల 11వ తేదీన జరిగే అధికారుల సమావేశంలో గణేష్ మండపాల ఏర్పాటు, నిబంధనలు, విద్యుత్ సరఫరా, భద్రతా చర్యలతో పాటు మండపాల నిర్వహణ నుండి నిమజ్జనం పూర్తయ్యే వరకు నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు కీలక సూచనలు ఇస్తారని పేర్కొన్నారు. కాబట్టి డోన్ పట్టణంలోని గణేష్ మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు అందరూ తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరై, అధికారుల సూచనలను పాటించి ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్‌లో కర్నూలు రేంజ్ పోలీసుల సత్తా... రన్నర్‌అప్ కప్ కైవసం!

పోలీసు అధికారులను అభినందించిన కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్



**కర్నూలు క్రైమ్, సెప్టెంబర్ 08, (సీమకిరణం న్యూస్):** సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్ రంగంలో కర్నూలు రేంజ్ పోలీసులు తమ ప్రతిభను చాటుకున్నారు. గుంటూరులో నిర్వహించిన ఏపీ పోలీస్ డ్యూటీ మీట్‌లో సైంటిఫిక్ ఎయిడ్స్ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అండ్ క్రిమినాలజీ విభాగంలో కర్నూలు రేంజ్ పోలీసు బృందం అద్భుత ప్రతిభ కనబర్చి రన్నర్‌అప్ కప్‌ను సాధించింది. ఈ సందర్భంగా మంగళవారం రన్నర్‌అప్ కప్ సాధించిన పోలీసు అధికారులు కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ పోలీసు అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. శాస్త్రీయ దర్యాప్తు విధానాల్లో మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకుని, భవిష్యత్తులోనూ ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సరుద్దీన్, పులివెందుల ట్రాఫిక్ సీఐ ప్రసాదరావు, కర్నూలు త్రీటౌన్ ఎస్ఐ సామీర్ భాషా, కర్నూలు సీసీఎస్ ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


సీమకిరణం నంద్యాల కర్నూలు
తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



## పేటీఎంలో భారీ లేఆఫ్స్, 6300 మంది ఉద్యోగులను
## ఇంటికి సాగనంపుతున్న 97 కమ్యూనికేషన్, ఆర్థిక మాంద్య భయాలే కారణం

పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ ఇటీవల ఉద్యోగుల తొలగింపుల ద్వారా గణనీయమైన వ్యయ సామర్థ్యాలను సాధించాలనే కంపెనీ ప్రణాళికలపై సూచన చేశారు. నాల్గవ త్రైమాసికంలో కంపెనీ నికర నష్టం రూ. 550 కోట్లకు ప్రతిస్పందనగా ఈ వ్యూహాత్మక చర్య తీసుకోబడింది. తొలగింపుల యొక్క ప్రత్యేకతలు, ప్రభావితం చేయబడిన ఉద్యోగుల సంఖ్య, సమయంతో సహా, బహిర్గతం చేయనప్పటికీ, కంపెనీ యొక్క భవిష్యత్తు ప్రణాళికలు ఖర్చును ఆదా చేయడానికి, కోర్-బిజినెస్‌పై దృష్టి పెట్టడానికి దాని దృఢత్వాన్ని ప్రదర్శిస్తాయి. బిజినెస్ స్టాండర్డ్ నివేదిక ప్రకారం , -మాతృ సంస్థ %ాఅవ%97 కమ్యూనికేషన్ మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 15-20 మందిని తొలగిస్తుంది. తొలగింపులు మొత్తం శ్రామిక శక్తి నుండి 5,000 నుండి 6,300 మంది ఉద్యోగులను తగ్గించగలవని నివేదిక పేర్కొంది. 23 సమయంలో కంపెనీకి దాదాపు 32,798 మంది సగటు ఉద్యోగులు పేరోల్‌లో ఉన్నారని పేర్కొంది. వీరిలో 29,503 మంది చురుకుగా నిమగ్నమై ఉన్నారు. ఈ ఉద్యోగుల సగటు జీతాలు రూ.7,87,000గా నమోదైందని నివేదిక మరింత హైలైట్ చేసింది. ఎయిర్ ఇండియా కొత్త సీఎఫ్‌ఓగా సంజయ్ శర్మ, అధికారికంగా ప్రకటించిన టాటా సన్స్, వచ్చే నెలలో రిటైర్మెంట్ అవుతున్న వినోద్ హేజ్మాదీ24లో ఉద్యోగుల వ్యయం రూ. 10,60,000కు పెరిగిందని, వ్యయం ఏడాది ప్రాతిపదికన 34% పెరిగి రూ.3,124 కోట్లకు చేరుకుందని నివేదిక పేర్కొంది. పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ ఇటీవల ఉద్యోగుల తొలగింపులను అమలు చేయడం ద్వారా ఏటా రూ.400-500 కోట్లను ఆదా చేసేందుకు కంపెనీ ప్రణాళికను ప్రకటించారు. టెక్నాలజీ, మర్చంట్ సేల్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాలలో పెట్టుబడులు పెట్టడం వల్ల ఇటీవలి సంవత్సరాలలో ఉద్యోగుల ఖర్చులు పెరిగాయని తెలిపింది. ఈ నేపథ్యంలో %ఖువ్ఎ% భవిష్యత్తులో ఉద్యోగుల తొలగింపులను ప్రకటించి, నిర్ణయం వల్ల ప్రభావితమయ్యే ఉద్యోగుల సంఖ్యను తెలియజేస్తుందని భావిస్తున్నారు.

# 23 వేల స్థాయికి నిఫ్టీ




ముంబై, మే 24: రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న స్టాక్ మార్కెట్లకు బ్రేక్ పడింది. ఎఫ్ఎంసీజీ, ఐటీ, హెల్త్‌కేర్ రంగ సూచీల్లో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో ప్రారంభంలో భారీగా లాభపడిన సూచీలు చివర్లో నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ట్రేడవడం సెంటిమెంట్‌ను నీరుగార్చింది. చమురు ధరలు నిలకడగా ఉండటంతో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులు కుమ్మరించడంతో భారీ నష్టాలను నియంత్రించగలిగాయి. ఇంట్రాడేలో 200 పాయింట్లకు పైగా ర్యాలీ జరిపిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 7.65 పాయింట్లు కోల్పోయి 75,410.39 వద్ద ముగిసింది. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ తొలిసారిగా 23 వేల పాయింట్లను అధిగమించింది. ఒక దశలో 58.75 పాయింట్లు అందుకొని 23,026.40 రికార్డు స్థాయికి చేరుకున్న సూచీ చివరకు స్వల్పంగా 10.55 పాయింట్లు నష్టపోయి 22,957.10 వద్ద ముగిసింది. ఈవారంలో బీఎస్ఈ సెన్సెక్స్ 1,404.45 పాయింట్లు లేదా 1.89 శాతం, ఎన్ఎస్ఈ నిఫ్టీ 455.10 పాయింట్లు లేదా 2 శాతం బలపడ్డాయి. దీంతో బీఎస్ఈలో లిట్కస్టైన కంపెనీల విలువ రూ.4,19,99,274.85 కోట్లు(5.05 ట్రిలియన్ డాలర్లు), ఎన్ఎస్ఈలో లిట్కస్టైన సంస్థల విలువ రూ.416 లక్షల కోట్లు(5.01 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది. టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటీసీ షేర్లు నష్టపోయాయి. మరోవైపు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, లార్సెన్ అండ్ టుబ్రో, ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లకు మద్దతు లభించింది. అదానీ పోర్ట్స్ ఇన్‌విప్రో అవుట్‌గౌతమ్ అదానీ గ్రూపునకు చెందిన అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకానమిక్ జోన్(ఏపీసెజ్)..బీఎస్ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్‌లోకి అడుగుపెట్టబోతున్నది. వచ్చే నెల 24 నుంచి దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన విప్రో స్థానాన్ని ఏపీసెజ్ భర్తీచేయనున్నది. అలాగే టాటా గ్రూపునకు చెందిన ట్రెంట్ లిమిటెడ్ సెన్సెక్స్ 50లోకి ప్రవేశించింది. ఈ ఇండెక్స్ నుంచి దివీస్ ల్యాబ్ వైదొలిగింది.

# సింగపూర్‌లో మళ్లీ కొవిడ్ వేవ్.. వారంలోనే 26వేల మందికి వైరస్!



సింగపూర్‌లో కొవిడ్-19 కొత్త వేవ్ కోరలు చాచింది. వారం రోజుల్లోనే 26 వేల మంది వైరస్ బారిన పడ్డారు. ఈ నెల 5 నుంచి 11వ తేదీ మధ్య 25,900 కొత్త కేసులు నమోదైనట్టు వైద్యారోగ్యమంత్రి కుంగ్ తెలిపారు. ప్రజలు మళ్లీ మాస్కులు ధరించాలని, కేపీ.2 వేరియంట్ వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దవాఖానలు పడకల సామర్థ్యాన్ని మెరు

# సాఫ్ట్‌వేర్‌లో ఏఐ నిపుణులకు ఫుల్ డిమాండ్..



రోజురోజుకు టెక్నాలజీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వేగంగా పెరుగుతున్నది. దీంతో సాఫ్ట్ వేర్ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులు కూడా ఈ టెక్నాలజీని నేర్చుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, మెటా వంటి గ్లోబల్ టెక్, సాఫ్ట్ వేర్ కంపెనీలు సైతం కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యం గల ఇంజినీర్లను తీసుకోవడానికే ఆసక్తి చూపుతున్నాయి. ఈ టెక్నాలజీలో ప్రావీణ్యం గల వారికి అధిక వేతనాలు చెల్లిస్తున్నాయి. సాధారణ ఇంజినీర్ల కంటే ఏఐ నిపుణులకు 50 శాతం అధిక వేతనం చెల్లిస్తున్నాయని ఐటీ ఉద్యోగుల వేతనాలను ఎప్పటికప్పుడు విశ్లేషించే ప్లాట్ ఫామ్ 'లెవెల్స్.ఎఫ్‌వైఐ' తాజాగా విడుదల చేసిన నివేదికలో తేలింది. గత నెలాఖరు నాటికి అమెరికాలో ఏఐ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల వేతనం సరాసరి మూడు లక్షల డాలర్లు. అంటే మన కరెన్సీలో రూ.2,49,31,650 అన్న మాట. సాధారణ ఇంజినీర్లతో పోలిస్తే ఏఐ ఇంజినీర్లు లక్ష డాలర్ల అధిక వేతనం అందుకుంటున్నారని ఈ నివేదిక వెల్లడించింది. రెండేండ్ల క్రితం అంటే 2022లో ఏఐ నిపుణులు, సాధారణ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల మధ్య వేతనంలో వ్యత్యాసం 30 శాతం ఉంటే, ఇప్పుడది 50 శాతానికి చేరుకున్నది. గుపరుచుకోవాలన్నారు. వచ్చే రెండు నుంచి నాలుగు వారాల్లో కొవిడ్ కేసులు గరిష్ఠస్థాయిలో పెరుగుతాయని, జూన్ మధ్య వరకు కేసులు అత్యధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నట్టు వెల్లడించారు. ఏప్రిల్ చివరివారంలో 13,700 కేసులు నమోదైనట్టు వివరించారు.

# ఉక్రెయిన్ సరిహద్దులపై విరుచుకుపడుతున్న రష్యా



ఉక్రెయిన్ ఈశాన్యంలో ఉన్న ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా తీవ్రస్థాయిలో దాడులు చేస్తోంది. శుక్రవారం జరిగిన దాడుల్లో రైలు పట్టాలు, రైల్వే ఆస్తులు దెబ్బతిన్నాయి. దీంతో ఆ ప్రాంతంలోని చిన్నారులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రష్యా దాడుల్లో భవనాలు కూడా దెబ్బతిన్నట్లు చెప్పారు. ఈ నెల 10 నుంచి ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా విరుచుకుపడుతోంది. నాటి నుంచి 11 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వచ్చే 60 రోజుల్లో అనాథలు, ఒంటరి పిల్లలను తప్పనిసరిగా అక్కడి నుంచి తరలించాలని ప్రాంతీయ గవర్నర్ ఒలెహ్ సినేహుబో వివరించారు. ఇదే సమయంలో ఉక్రెయిన్‌లోని ఇతర ప్రాంతాల్లోనూ రష్యా దళాలు దాడులు చేస్తున్నాయి. ఇవన్నీ ఒక వ్యూహం ప్రకారం సమన్వయంతో సాగుతున్నట్లు విశ్లేషిస్తున్నారు. రెండేళ్లుగా సాగుతున్న యుద్ధంతో కుదేలైన ఉక్రెయిన్‌కు ఇది శరాఘాతంగా మారింది. ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న ఉక్రెయిన్ సైన్యానికి తాజాగా రైల్వే నెట్‌వర్క్ ధ్వంసంతో మరిన్ని కష్టాలు వచ్చిపడ్డాయి. రష్యా దాడులను ఎదుర్కోవడానికి అవసరమైన గగనతల రక్షణ వ్యవస్థలు పశ్చిమ దేశాల నుంచి అందకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. రష్యా భూభాగాన్ని లక్ష్యంగా చేసుకోగల దీర్ఘశ్రేణి అస్త్రాలను ఇవ్వడానికి ఆ దేశాలు ఇష్టపడటంలేదు. దీంతో ఉక్రెయిన్ సరిహద్దులపై పుతిన్ సేన విరుచుకుపడుతోంది. ఈ ఆయుధాల లోటే ఖర్కీవ్‌పై దాడులకు కారణమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. గురువారం రష్యా క్షిపణి ఒకటి ఒక ప్రింటింగ్ కంపెనీపై పడిందని, ఫలితంగా 50వేల పుస్తకాలు దగ్ధమయ్యాయని ఆయన చెప్పారు.

# జీసీసీ బాస్‌లకు గిరాకీ

**రూ.6 కోట్ల జీతమైనా ఇస్తాం**
**ముందుకొస్తున్న బహుళజాతి సంస్థలు**
**దేశంలో ఏఐ, ఎంఎల్, ఇతరత్రా టెక్నాలజీల్లో ప్రావీణ్యానికి పెద్దపీట**



విదేశాల్లోని భారతీయ అనుభవజ్ఞులనూ రప్పించేందుకు ముమ్మర ప్రయత్నాలు దేశంలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) అధిపతులకు గిరాకీ భలేగా నడుస్తున్నది. ప్రధాన బహుళజాతి సంస్థలు.. తమ జీసీసీ సెంటర్లలో బాస్‌లుగా పనిచేసేవారికి భారీ ఎత్తున జీతాలిచ్చేందుకు సై అంటున్నాయి మరి. ఏటా ఏకంగా రూ.3 కోట్ల నుంచి 6 కోట్లదాకైనా ఇచ్చేందుకు వెనుకాడటం లేదిప్పుడు. పరిశ్రమ వర్గాల వివరాల ప్రకారం జీసీసీల్లో అత్యున్నత స్థాయిల్లో పనిచేసేందుకు అనుభవమున్నవారు కరువయ్యారు. ఇక భారత్‌లో జీసీసీ కార్యకలాపాలకున్న డిమాండ్ ఏ స్థాయిలో ఉన్నదో తెలిసిందే. దీంతో టాప్ ప్లేస్‌కు ఎంతైనా వెచ్చించేందుకు యాజమాన్యాలు సిద్ధపడుతున్నాయి. గత రెండేండ్లుగా..గత రెండేండ్ల నుంచి దేశంలో చాలావరకు జీసీసీలు వ్యూహాత్మకంగా విస్తరణ బాట పడుతున్నాయి. అయితే సరైన నాయకత్వ లోపం వీటికి ప్రధాన అడ్డంకిగా మారుతున్నది. ప్రస్తుత పోటీ మార్కెట్‌లో ఈ పరిణామం.. మొదటికే మోసం తెస్తుందేమోనన్న భయంతో టాలెంట్‌ను ఒడిసి పట్టుకునేందుకు జీతాలను క్రమేణా పెంచుతూపోతున్నాయి. చివరకు కొన్ని జీసీసీల్లో ఎండీలకు ఏటా రూ.8 కోట్లపైనే ఇస్తుండటం గమనార్హం. ఈ మేరకు ఉద్యోగుల అన్వేషణ సంస్థ ఫెనో చెప్తున్నది. కొన్ని సంస్థలైతే ఈ రంగంలో సీనియర్లకు పూర్తి స్వేచ్ఛనూ ఇస్తున్నాయన్నది. వారికి సకల సౌకర్యాలు కల్పిస్తూ నాయకత్వ లోపాలను అధిగమిస్తున్నాయని అంటున్నది. నాలుగేండ్ల క్రితం ప్రముఖ జీసీసీల్లో ఏటా రూ.4 కోట్ల వేతనం తీసుకున్న ఉద్యోగులు.. ఇప్పుడు రూ.8 కోట్ల వేతనం తీసుకుంటున్నారని, బ్యాంకింగ్, ఆర్థిక రంగాలతో ముడిపడి ఉన్న జీసీసీల్లో ఉద్యోగులు 20వేలకుపైగానే ఉన్నారని, వీటి యాజమాన్యాలు తమ జీసీసీ బాస్‌లకు రూ.8 కోట్లకుపైగా వార్షిక వేతనం ఇస్తున్నాయని ఇండస్ట్రీ వర్గాలూ పేర్కొంటున్నాయి. దేశంలోని భారీ జీసీసీల్లో 16-18 శాతం యాజమాన్యాలు తమ జీసీసీ అధిపతులకు ఏటా రూ.3 నుంచి 6 కోట్ల జీతాన్నైనా ఇచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. రెండేండ్ల కిందటిదాకా ఇందులో 10 శాతం కన్నా తక్కువే వేతనాలుగా వచ్చేవి. గత 3-4 ఏండ్లలో కొన్ని ప్రధాన జీసీసీల్లో వేతన ప్యాకేజీలైతే రెట్టింపై రూ.8.5 కోట్లకు పెరిగాయి. కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), ఇతరత్రా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల్లో నైపుణ్యం ఉన్నవారిని వరిస్తున్న అధిక వేతనాలు. ప్రతిభావంతులు, నైపు ణ్యం కలిగిన అనుభవజ్ఞుల కొరత దృష్ట్యా విదేశాల్లో ఉన్న భారతీయులకూ దేశంలో పెరుగుతున్న ఆఫర్లుదేశంలోని జీసీసీల్లో 16 లక్షల మంది ఉద్యోగులుంటే.. దాదాపు 75 కంపెనీల్లోనే 11 లక్షల మంది పనిచేస్తున్నారు. వచ్చే రెండేండ్లకుపైగా కాలంలో దేశంలోని దాదాపు 1,800 జీసీసీలు సుమారు 5వేల ఉన్నతస్థాయి ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అమెజాన్, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అగ్రశ్రేణి సంస్థలు ఏఐలో నైపుణ్యం ఉన్నవారికి అధిక ప్రాధాన్యతనిస్తున్నాయి. ప్రతిభ కలిగిన ఉద్యోగుల వేతనాల పెంపుపైనే దృష్టి సారిస్తున్న ప్రధాన జీసీసీలు. అమెరికా, ఐరోపా దేశాల్లో పనిచేస్తున్న భారతీయ నిపుణులను అధిక వేతనం ఇచ్చిమరీ స్వదేశానికి తీసుకొస్తున్న జీసీసీ యాజమాన్యాలు. ఏఐ, ఎంఎల్ విభాగాల్లో మారుతున్న టెక్నాలజీ నైపుణ్యాలకు అనుగుణంగా ప్రతిభావంతులు, అనుభవజ్ఞుల అవసరం ఉంటున్నది. వారిని ఎలాగైనా అందిపుచ్చుకోవడమే ఇప్పుడు దేశీయ జీసీసీల అత్యంత ప్రాధాన్యతాంశం. అందుకే పెద్ద మొత్తాల్లో జీతాలనిచ్చేందుకూ వెనుకాడటం లేదు. చివరకు విదేశాల్లో ఉన్న భారతీయ నిపుణులనూ ఇక్కడకు రప్పిస్తున్నాయి. మీనాక్షి థాకర్, ట్రాన్సెర్ఛ్ ఇండియా భాగస్వామిభారత్‌లోని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లలో సీనియర్ ఉద్యోగుల జీతాలు పెరుగుతున్నాయి. జీసీసీల విస్తరణ దృష్ట్యా నైపుణ్యం కలిగినవారికి డిమాండ్ ఏర్పడింది. కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ వంటి అంశాల్లో ఎదురయ్యే సంక్లిష్ట పరిస్థితులను అధిగమించేందుకు అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణుల అన్వేషణ ఇప్పుడు పెద్ద ఎత్తున జరుగుతున్నది.

# జీవిత కాలం పెన్షన్ కోసం ఎల్ఐసీ 'సరళ్ పెన్షన్'.. ఇవీ డిటైల్స్..!

ఇప్పుడు రోజురోజుకు పెరిగిపోతున్న ఖర్చులు.. కుటుంబ అవసరాలు ప్రతి ఒక్కరినీ ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రత్యేకించి రిటైర్మెంట్ దగ్గర్లో ఉన్న వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంటుంది. ఒకేసారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వచ్చినా.. తర్వాత ప్రతి నెలా కుటుంబ ఖర్చులు ఎలా అన్న విషయమై మదన పడుతున్నారు. ఇటువంటి వారిని ఇన్వెస్ట్‌మెంట్ వైపు ప్రోత్సహించి నెలవారీగా ఆదాయం అందించే పలు పథకాలు పాపులర్ అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ రంగ బీమా సంస్థ.. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ).. కొత్త పెన్షన్ స్కీం 'సరళ్ పెన్షన్' తీసుకొచ్చింది. పాలసీదారుడు ఒకేసారి ఎక్కువ మొత్తం ప్రీమియం చెల్లింపుతో పెన్షన్ పొందొచ్చు. ఈ పాలసీలో రెండు ఆప్షన్లు ఉన్నాయి. ఎల్ఐసీ సరళ్ పెన్షన్ కింద పాలసీదారుడు జీవితాంతం పెన్షన్ పొందడం ఒక ఆప్షన్ అయితే, పాలసీదారు మరణించిన తర్వాత 100 శాతం రిటర్న్స్‌తో ఉమ్మడి జీవిత వార్షికాదాయం పొందే ఆప్షన్. తొలి ఆప్షన్ ప్రకారం పాలసీదారు జీవించి ఉన్నంత వరకూ యాన్యుటీ చెల్లింపులు వాయిదాల వారీగా చెల్లిస్తారు. వ్యక్తి మరణిస్తే యాన్యుటీ చెల్లింపులు నిలిచిపోయి.. నామినీకి 100 శాతం మొత్తం చెల్లిస్తుంది ఎల్ఐసీ. రెండో ఆప్షన్ ప్రకారం పాలసీదారు, ఆ వ్యక్తి జీవిత భాగస్వామి జీవించి ఉన్నంత కాలం యాన్యుటీ బ్యాలెన్స్ చెల్లిస్తారు. జాయింట్ లైఫ్ యాన్యుటీ మాత్రం జీవిత భాగస్వామితో మాత్రమే తీసుకోవాలి. ఇక ఎల్ఐసీ సరళ్ పెన్షన్ పాలసీ కొనుగోలుకు40 ఏండ్లు కనీస వయస్సు, 80 ఏండ్లు గరిష్ట వయస్సుగా నిర్ణయించింది. ఈ బీమా పథకం కింద చెల్లించే యాన్యుటీని నెలవారీ, త్రైమాసికం, వార్షిక ప్రాతిపదికన చెల్లించేలా ఆప్షన్ ఎంచుకోవచ్చు. పాలసీ ప్రారంభ సమయంలోనే ఎల్ఐసీ తన పాలసీ డాక్యుమెంట్‌తోపాటు యాన్యుటీ రేట్ల హామీ ఇస్తుంది. తదనుగుణంగా పాలసీదారుకు జీవిత కాలం అంతా యాన్యుటీ వాయిదాలు చెల్లిస్తుంది. ఉదాహరణకు 60 ఏండ్ల వయస్సు గల వ్యక్తి రూ.10 లక్షల పెట్టుబడితో వార్షిక యాన్యుటీ ఆప్షన్ ఎంచుకుంటే ఏటా రూ.58,950 యాన్యుటీ వస్తుంది. ఈ స్కీం పూర్తి వివరాలను ఎల్ఐసీ అధికారిక వెబ్ సైట్ ద్వారా గానీ, స్థానిక ఎల్ఐసీ ఆఫీస్ ద్వారా గానీ పొందొచ్చు.

# జనరేటివ్ ఐటీ ఎఫెక్ట్ తో లేఆఫ్స్ ఇన్ఫీ సీఈఓ ఏమన్నారంటే



టెక్నాలజీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం రోజురోజుకు పెరుగుతున్న వేళ ప్రముఖ సాఫ్ట్ వేర్ దిగ్గజం ఇన్ఫోసిస్ సీఈఓ సలీల్ పరేఖ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనరేటివ్ ఏఐ వల్ల తమ సంస్థలో ఉద్యోగాలు తగ్గించబోమని ఓ ఆంగ్ల టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తేల్చి చెప్పారు. ఆర్థిక మాంద్యానికి తోడు జనరేటివ్ ఏఐ ప్రభావంతో టెక్, సాఫ్ట్ వేర్ కంపెనీల్లో లేఆఫ్స్ భయంతో ఐటీ రంగ ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో ఇన్ఫీ సీఈఓ సలీల్ పరేఖ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. తమ వంటి పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలకు జనరేటివ్ ఏఐ వంటి టెక్నాలజీ కలిసి వస్తుందని సలీల్ పరేఖ్ చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తరిస్తున్న నేపథ్యంలో ఉద్యోగులను తొలగిస్తున్నారా? అన్న ప్రశ్నపై ఆయన స్పందిస్తూ.. తాము అలా చేయడం లేదన్నారు. సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీలో ఇతర కంపెనీలు ఆ పని చేస్తున్నాయని, ఆ విధానం సరి కాదని తాము స్పష్టంగా చెప్పాం అని అన్నారు.

# ఎన్నికల్లో వేసే సిరా గుర్తు ఎందుకు అంత తొందరగా పోదు అసలు బ్లూ ఇంక్ వెనుక ఉన్న హిస్టరీ ఏంటి?



ఎన్నికలు అంటే గుర్తొచ్చేది సిరా గుర్తు! చూపుడు వేలిపై వేసే ఈ సిరా గుర్తు మనం ఓటు వేశామో లేదో చెబుతుంది.. అలాగే దొంగ ఓట్లు పడకుండా అడ్డుకుంటుంది. చేతి వేలిపై వేసిన బ్లూ ఇంక్ తొందరగా చెరిగిపోదు కాబట్టి ఎన్నికల అధికారులు దశాబ్దాలుగా దీన్ని ఓటింగ్‌లో వినియోగిస్తున్నారు. మరి ఇంత ప్రత్యేకమైన ఇంక్ ఎవరికైనా అందుబాటులో ఉంటుందా? దీని మరక అంత తొందరగా పోదు? దీన్ని ఎవరు తయారు చేస్తారు? అసలు ఈ చెరిగిపోని సిరా వెనుక ఉన్న కథ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### ఈ బ్లూ ఇంక్‌ను ఎప్పుడు తీసుకొచ్చారు?

దేశంలో తొలిసారి ఎన్నికలు నిర్వహించిన సమయంలో ఎన్నికల సంఘం చాలా సమస్యలు ఎదుర్కొంది. వాటిలో ముఖ్యమైనది దొంగ ఓట్లు. ఒకసారి ఓటు వేసిన వాళ్లు మళ్లీ మళ్లీ వస్తుండటంతో వావటిని ఎలా అడ్డుకోవాలో తెలియక ఎన్నికల అధికారులు తలలు పట్టుకున్నారు. ఆ తర్వాత సుదీర్ఘ మేదో మథనం తర్వాత చేతి వేలిపై చెరిగిపోని సిరా గుర్తు వేయాలనే ఆలోచన వచ్చింది. అదే బ్లూ ఇంక్ పద్ధతి. దొంగ ఓట్లకు చెక్ పెట్టేందుకు తీసుకొచ్చిన ఈ బ్లూ ఇంక్ పద్ధతిని దశాబ్దాలుగా ఎలక్షన్ కమిషన్ అమలు చేస్తున్నది. 1962 ఎన్నికల్లో తొలిసారిగా ఈ చెరగని సిరాను ఉపయోగించారు. సుకుమార్ సేన్ కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారిగా ఉన్నప్పుడు దీన్ని తీసుకొచ్చారు. అప్పట్నుంచి ప్రతి ఎన్నికల్లోనూ ఈ సిరాను వాడుతున్నారు. 2019 ఎన్నికల సమయంలో రూ.33 కోట్ల ఖర్చుతో 26 లక్షల వయల్స్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఉపయోగించింది. అయితే ఈసారి 26.55 లక్షల వయల్స్‌ను ఆర్డర్ చేసింది. దీనికోసం రూ.55 కోట్ల వరకు ఖర్చు చేసింది. ఎన్నికల సంఘం ఆర్డర్ చేసిన వయల్స్ ఒక్కో దాంట్లో 10 మిల్లీ లీటర్ల సిరా ఉంటుంది. ఒక్క సీసాతో దాదాపు 700 మంది ఓటర్ల వేళ్లపై సిరా గుర్తు వేయవచ్చు.

### ఎవరు తయారు చేస్తారు?

ఓటు వేసిన వారి చూపుడు వేలిపై రాసే ఈ స్పెషల్ ఇంక్‌ను భారత ఎన్నికల సంఘం మాత్రమే తయారు చేయిస్తుంది. మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ అనే సంస్థ ఒక్కటే ఈ ఇండెలబుల్ ఇంక్‌ను తయారు చేస్తుంది. దీని తయారీ ఫార్ములా చాలా రహస్యంగా ఉంచుతారు. ఎంపీవీఎల్ డైరెక్టర్లకు కూడా ఈ ఫార్ములా తెలియదు. కేవలం సంస్థలో పనిచేసే ఇద్దరు కెమిస్ట్‌లకు మాత్రమే ఈ ఇంక్ తయారీ విధానం తెలుసు. రిటైర్మెంట్ లేదా అనుకోని కారణాలు ఏర్పడినప్పుడు మాత్రమే.. నమ్మకస్తులైన తర్వాతి ఉద్యోగులకు ఈ ఫార్ములాను బదిలీ చేస్తారు.

### సిరా గుర్తు తొందరగా ఎందుకు చెరిగిపోదు!

ఈ సిరా తయారీకి సిల్వర్ నైట్రేట్ రసాయనాన్ని ఉపయోగిస్తారు. సిల్వర్ నైట్రేట్ ఈ సిరాను ప్రకృతిలో ఫొటోసెన్సిటివ్‌గా చేస్తుంది. దీని కారణంగా సూర్యరశ్మి తాకినప్పుడు ఈ సిరా ముదురు రంగులోకి మాత్రమే మారుతుంది. ఈ సిరా వేలిపై పూసినప్పుడు గోధుమ రంగులో ఉంటుంది. ఆ తర్వాత కొంత సమయానికి ముదురు ఊదా రంగులోకి.. ఆపై నల్లగా మారుతుంది. కాగా, ఈ సిరాలో వాడే సిల్వర్ నైట్రేట్.. మన శరీరంలోని ఉప్పుతో కలిసినప్పుడు అది సిల్వర్ క్లోరైడ్‌గా తయారవుతుంది. ఇది చర్మానికి అతుక్కుని ఉంటుంది. నీరు లేదా ఇతర రసాయనాల ద్వారా తొలగించలేకుండా తయారవుతుంది. చర్మ కణాలు పాతబడి.. మృతకణాలు ఒక్కొక్కటిగా రాలిపోయినప్పుడు మాత్రమే ఈ సిరా గుర్తు క్రమంగా అదృశ్యమవుతుంది.

### 25 దేశాలకు మన దగ్గరి నుంచే !

ఎన్నికల్లో ఉపయోగించే ఈ సిరాను కేవలం భారత్‌లో మాత్రమే కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలు కూడా వాడుతున్నాయి. కెనడా, ఘనా, నైజీరియా, మంగోలియా, మలేసియా, నేపాల్, దక్షిణాఫ్రికా సహా 25కి పైగా దేశాలు మన సిరాను దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ విషయాన్ని ఎంపీవీఎల్ కంపెనీ ఎండీ ఇర్ఫాన్ వెల్లడించారు.

# ఈపీఎఫ్ సొమ్మును ఎలా పొందాలి.. ఉద్యోగం వీడినవారు ఏం చేయాలి



ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) అనేది ఓ ప్రభుత్వ పథకం. రిటైర్మెంట్ తర్వాత వేతన జీవులకు సామాజిక భద్రత కల్పించడం కోసం ఉద్దేశించినది. ఉద్యోగాలు మారుతున్నప్పుడు.. ప్రస్తుత సంస్థ నుంచి కొత్త సంస్థకు మన ఈపీఎఫ్‌ను బదిలీ కూడా చేసుకోవచ్చు. అయితే ఉద్యోగం వీడిన తర్వాత మీ ఈపీఎఫ్‌ను విత్‌డ్రా చేసుకోవాలనుకుంటే తప్పక రెండు నెలలు వేచి ఉండాల్సిందే. కాగా, నిబంధనల ప్రకారం ఈ సమయంలో నెల రోజులపాటు నిరుద్యోగులుగా ఉంటే వారి ఈపీఎఫ్ సొమ్ములో 75 శాతం, రెండు నెలలు ఉద్యోగం దొరక్కపోతే మిగతా ఆ 25 శాతం సొమ్మునూ ఉపసంహరించుకోవచ్చు. ఇక ఈపీఎఫ్ విత్‌డ్రాయల్స్.. మీ ఉద్యోగ కాలం, ఇతరత్రా ఆదాయ వనరుల ఆధారంగా వర్తించే పన్నులకు లోబడి ఉంటాయి. ఐదేండ్లు కాకముందే మీ పీఎఫ్ ఖాతా నుంచి సొమ్మును తీసుకోవాలనుకుంటే పన్నులు వర్తిస్తాయి. అలా కాకుండా ఫామ్ 31 ద్వారా మీ పాత సంస్థ నుంచి కొత్త సంస్థలోకి ఈపీఎఫ్ ఖాతాను బదిలీ చేసుకుంటే కొంత కాలం తర్వాత సీనియారిటీ పెరిగి పన్నుల నుంచి తప్పించుకోవచ్చు. మీ ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా వివరాలతో మీ యూనివర్సల్ అకౌంట్ నెంబర్ (యూఏఎన్)ను జత చేసుకుంటే ఆన్‌లైన్ విత్‌డ్రాయల్స్ సులభతరంగా ఉంటాయి. ఆన్‌లైన్‌లో మీ ఈపీఎఫ్ ఉపసంహరణ ఇలా..తొలుత యూఏఎన్, పాస్‌వర్డ్‌ను ఉపయోగించి మీ యూఏఎన్ మెంబర్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వండి. 'ఆన్‌లైన్ సర్వీసెస్' ట్యాబ్‌పై క్లిక్ చేసి, మీకు అవసరమైన ఈపీఎఫ్ అడ్వాన్స్ విత్‌డ్రాయల్ ఫామ్‌ను పొందడానికి డ్రాప్-డౌన్ మెనూ నుంచి 'క్లెయిమ్ (ఫామ్-31, 19, 10సీ, 10డీ)' ఎంచుకోండి.స్క్రీన్‌పై మీ సభ్యత్వ వివరాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మీ బ్యాంక్ ఖాతా నెంబర్‌లోని చివరి 4 నెంబర్లను ఎంటర్ చేసి, 'వెరిఫై'పై క్లిక్ చేయండి. ఆపై మరింత ముందుకెళ్లేందుకు 'యెస్'పై క్లిక్ చేయండి. 'ఆన్‌లైన్ క్లెయిమ్ కోసం ప్రొసీడ్' ఆప్షన్‌పై క్లిక్ చేయండి. కొద్దిమేరకే నిధుల్ని తీసుకోవాలనుకుంటే 'పీఎఫ్ అడ్వాన్స్ (ఫామ్ 31)'ను ఎంచుకోండి. ఓ కొత్త ఫామ్ తెరుచుకుంటుంది. అందులో మీ అవసరాన్ని తెలియజేయాలి. సర్టిఫికేషన్‌పై టిక్ చేసి, మీ దరఖాస్తును సమర్పించాలి. ఈ సందర్భంగా మీరు నింపిన ఈపీఎఫ్ క్లెయిమ్ ఫామ్‌లో వివరాలకు అనుగుణమైన ధ్రువపత్రాలను జత చేయాల్సి రావచ్చు. ఒక్కసారి మీ విత్‌డ్రాయల్ విజ్ఞప్తి ఆమోదం పొందితే, మీ ఈపీఎఫ్ ఖాతా నుంచి నగదు మీరు సూచించిన బ్యాంక్ ఖాతాలో 15-30 రోజుల్లో జమవుతుంది. ఈ మేరకు మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు ఎస్ఎంఎస్ వస్తుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com